తీన్మార్
తెలుగు దినపత్రిక

## సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు వరమా ? శాపమా ?

సహజ, ఖనిజ నిక్షేపాలే కొన్ని దేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్న వాస్తవం. 'డచ్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్స్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్ద ఎత్తున ఎగుమతి చేయడం పారంభించింది. ఇన్‌స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వృద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఓ దశాబ్దం తర్వాత అంటే 1970–77 మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1 శాతానికి చేరుకున్నది. అంతకు ముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకృతం కావడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు. బ్యాటరీ తయారీలో కీలకమైన లిథియమ్ నిల్వలను జమ్మూకాశ్మీర్‌లో ఇటీవల కనుగొన్నట్లు కేంద్ర గనుల శాఖ ప్రకటించింది. 59 లక్షల మెట్రిక్ టన్నుల లిథియం ఉన్నట్లు అంచనా వేసింది. ఈ అంచనా నిజమైతే ప్రపంచంలోనే అత్యధిక లిథియమ్ నిల్వలున్న దేశాల్లో భారతదేశం రెండో స్థానంలో ఉంటుంది. అంతేకాకుండా జమ్మూకాశ్మీర్, ఏపీ, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జార?ండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణల్లో 51 చోట్ల ఖనిజ నిల్వలను గుర్తించారు. వాటిలో 5 బంగారు గనులు సైతం ఉన్నాయి. అంతేకాకుండా పొటాష్, మాలిబ్డినం వంటి లోహాలను గుర్తించారు. అయితే ఇలాంటి సహజ, ఖనిజ నిక్షేపాలు ఆయా ప్రాంతాలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు, భవిష్యత్తుకు వరమా? శాపమా? అనే చర్చ అవసరమవుతున్నది. లిథియమ్ అయినా ఇతర ఖనిజ నిక్షేపాలైనా వాటిని మైనింగ్ చేసి, వెలికి తీయాలంటే ప్రకృతి, పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. నేల, నీరు, గాలి కలుషితమవుతాయి. ఉదాహరణకు ఒక టన్ను లిథియమ్‌ను ఉత్పత్తి చేయడానికి 2.2 మిలియన్ లీటర్ల నీరు అవసరమవుతుంది. పర్యావరణంపై పడే ప్రభావాన్ని పట్టించుకోకుండా లిథియమ్‌ను వెలికి తీయడానికి ప్రయత్నిస్తే 'జోషి మఠ్' లాంటి సంఘటనలు మరింత పెరిగే ప్రమాదముంటుంది. ఎలక్ట్రిక్ వాహనాల్లో వాడే బ్యాటరీల్లో లిథియమ్‌ను వినియోగిస్తున్నారు. దీంతో కర్బన ఉద్గారాలు ఎంతో మేర తగ్గించవచ్చని వాదించే వారూ ఉన్నారు. అయితే లిథియమ్ మైనింగ్ ద్వారా ఉత్పత్తి అయ్యే కర్బన ఉద్గారాలను కూడా మనం తోసిపుచ్చలేం. లాభనష్టాలను బేరీజు వేసుకొని, అన్నింటిని సమతుల్యం చేసి ముందుకు సాగితేనే ఫలితముంటుంది. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుండడంతో లిథియమ్ వెలికితీతపై ఇప్పటికే అర్జెంటీనా, బొలీవియా వంటి దేశాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. కేంద్ర గనుల శాఖ అంచనా వేసినట్టు జమ్మూకాశ్మీర్‌లో 59 లక్షల టన్నుల లిథియమ్ నిల్వలు ఉండి, పర్యావరణంపై కనీస ప్రభావంతో వాటిని వెలికితీసినా.. అది దేశ ఆర్థిక వ్యవస్థకు, భౌగోళిక పరిస్థితులకు ఏ మేరకు లాభసాటిగా ఉంటుందనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. చమురు నిల్వలను కనుగొన్నప్పుడు గల్ఫ్ దేశాలు జాక్ పాట్ కొట్టినట్టే భారతదేశ పరిస్థితి ఉండబోతున్నదనే వాదనా ఉన్నది. ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే వివిధ దేశాల్లో పెద్ద ఎత్తున సహజ నిక్షేపాలను కనుగొన్నప్పుడు ఆ దేశాలపై పడ్డ ప్రభావాన్ని చూస్తే అనేక ఆసక్తికర విషయాలను మనం గమనించవచ్చు. కొన్ని దేశాలు సానుకూల పరిస్థితులను సృష్టించుకొని అభివృద్ధి దిశలో పయనించగా, సరైన ప్రణాళికలు లేకుండా మరికొన్ని దేశాలు దీర్ఘకాలికంగా అనేక రంగాల్లో వెనకబాటుకు గురయ్యాయి. గతంలో గల్ఫ్ దేశాలతోపాటు నార్వే, ఆస్ట్రేలియా, రువాండా లాంటి దేశాల్లో పెద్ద ఎత్తున చమురు నిల్వలను కనుగొన్నారు. వీటి వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయి. అదే సమయంలో వీటికి భిన్నమైన ఉదాహరణలు సైతం మనకు కనిపిస్తాయి. సహజ, ఖనిజ నిక్షేపాలే కొన్ని దేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్న వాస్తవం. 'డచ్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్స్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్ద ఎత్తున ఎగుమతి చేయడం ప్రారంభించింది. ఇన్‌స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వృద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఓ దశాబ్దం తర్వాత అంటే 1970–77 మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1 శాతానికి చేరుకున్నది. అంతకు ముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకృతం కావడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు. అంతేకాకుండా 1908లో ఇరాన్‌లో ఆయిల్ నిల్వలను కనుగొన్నారు. అక్కడ ఇతర రంగాలు అభివృద్ధి చెందకపోవడం, అక్షరాస్యత అంతంతమాత్రంగానే ఉండడంతో పెట్టుబడులు, మానవ వనరులన్నీ 'ఆయిల్' రంగం వైపు మళ్లాయి. దీంతో ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం ఒకే వనరుపై ఆధారపడి నడపాల్సి వచ్చింది. దీంతో మిగిలిన రంగాలు భారీ నష్టాలను చవిచూశాయి. ఎన్నో సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలున్నా అవినీతి, సరైన ప్రణాళిక లేకపోవడంతో కాంగో, జింబాబ్వే లాంటి దేశాలు ఇప్పటికీ పేదరికంలోనే మగ్గుతున్నాయి. గల్ఫ్ దేశాల కరెన్సీ పూర్తి స్థాయిలో పెట్రో ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నది. ఇతర ఎలాంటి వస్తువులను ఆ దేశాలు ఎగుమతి చేయవు. దీంతో 'డచ్ డిసీజ్' లాంటి పరిస్థితులను అవి ఎదుర్కోలేదు. అదే సమయంలో ఆస్ట్రేలియా, నార్వే దేశాలను పరిశీలిస్తే ఖనిజ నిక్షేపాలతోపాటు ఇతర రంగాలపై కూడా దృష్టి సారించాయి. విద్య, మౌలిక సదుపాయాల కల్పనలో పెద్ద ఎత్తున ఖర్చు చేసి 'డచ్ డిసీజ్' లాంటి పరిస్థితులు రాకుండా తప్పించుకోగలిగాయి. అంతేకాకుండా సౌదీ, దుబాయి, యుఎఇ వంటి దేశాలు తమ ప్రాంతాలను టూరిస్ట్ హబ్ లుగా మార్చి తమ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నా యి.ఎంత పెద్ద ఎత్తున సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు దొరికినా..పూర్తి స్థాయిలో వాటిపై ఆధారపడకపోవడమే మంచిది. ఆనిక్షేపాల వద్ద ఒకరిద్దరు వ్యాపారులు మాత్రమే లాభపడేలా కాకుం డాసరైన ప్రణాళికలు రూపొందించి ప్రజలందరికీ లాభం జరిగేలా చర్యలు చేపట్టాలి. ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి లాభాలను విద్య, మౌలికసదుపాయాల కల్పనలో ఖర్చు చేయాలి.

# బిజెపి,కాంగ్రెస్ లతో బీఎస్పీ ఒంటరిగా తలడుతుంది: మాయావతి

**కాంగ్రెస్,బిజెపిలు దోపిడీ పార్టీలు వాటిని ఓడించాలి**
**ఎన్నికల వాగ్దానాలు నమ్మి ప్రజలు మోసపోవద్దు**
**రాజకీయ కక్షతోనే వట్టే జానయ్యపై హత్యాయత్నం**
**రాష్ట్రంలో బీఎస్పీ అధికారంలోకి రావడం ఖాయం**





సూర్యాపేట, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): జాతీయ పార్టీలైన కాంగ్రెస్,బీజేపిలతో తలపడుతూ దేశవ్యాప్తంగా బీఎస్పీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తుందని బహుజన్ సమాజ్ పార్టీహౌజాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా సూర్యాపేట పట్టణంలో జరిగిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఓబీసీ రిజర్వేషన్ల కోసం మండల్ కమీషన్ నివేదిక అమలు చేయాలని దేశవ్యాప్తంగా ఉద్యమం చేసి, విపీ సింగ్ ప్రభుత్వం మేడలు వంచి ఓబీసీ రిజర్వేషన్లు సాధించిన ఘనత బీఎస్పీకే దక్కుతుందన్నారు.ఓబీసీలకు విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడంలో బీఎస్పీ పాత్ర కీలకమన్నారు. దేశంలో అణగారిన వర్గాలైన బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాలకు రాజ్యాధికారం అందించి సమసమాజ స్థాపనకు కృషి చేస్తున్న ఏకైక పార్టీ బీఎస్పీనేనన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని అత్యధిక కాలం పాలించిన కాంగ్రెస్, బిజెపి ల పాలనలో పేదల బతుకులు మారలేదన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ కు భారతరత్నను ఇవ్వకుండా అడ్డుకున్న పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. దీని కోసం కాంగ్రెస్ పై పోరాడింది తమ పార్టీనేనన్నారు. బీఎస్పీ అధికారంలోకి వేస్తేనే ఎస్సీ,ఎస్టీ, ఓబీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. దేశంలో బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు అణగారిన వర్గాలను అణిచివేసేందకు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. సంపన్న వర్గాల కోసం, సంపన్న వర్గాల చేత నడుపబడుతున్న పార్టీలు బీజేపి, కాంగ్రెస్ లని ఆరోపించారు. రాజ్యాంగమే ఎన్నికల మేనిఫెస్టోగా ప్రజల విరాళాలతో నడుపబడుతున్న పార్టీ బీఎస్పీయే అన్నారు. మిగిలిన పార్టీలన్నీ ఓట్ల కోసం ఎన్నికల తాయిలాలు ప్రకటిస్తూ ప్రజలను మభ్యపడుతున్నారని ఆరోపించారు. అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఇక్కడి ప్రజలను మోసం చేసిందన్నారు ప్రత్యేక తెలంగాణ ఉద్యమ కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.రాష్ట్రంలో బీసీ,ఎస్సీ, ఎస్టీల హక్కులకు రక్షణ కల్పించడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని ఆరోపించారు. సూర్యాపేట బీఎస్పీ అభ్యర్థి వట్టే జానయ్యపై కొందరు దుండగులు రాజకీయ కక్షతో హత్యాయత్నం చేశారని ఓడించారు. ఆయనకు రక్షణ కల్పించడంలో పోలీసులు పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయన్నారు. బహుజన రాజ్యం కోసం అవిశ్రాంత పోరాటం చేస్తున్న పార్టీ బీఎస్పీయేనన్నారు. బహుజన మహనీయుల స్ఫూర్తితో బహుజనులందరూ రాజకీయంగా ఒక్కటై ఆధిపత్య పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపి, బీఆర్ఎస్ అన్నీ దోపిడీ పార్టీలేనన్న ఆమె బీఎస్పీ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఓబీసీలు, దళితులు, ఆదివాసీలకు సమానంగా పార్టీ అభ్యర్థులను ప్రకటించిందన్నారు. తెలంగాణలో బీఎస్పీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఐపీఎస్ ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చిన డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ను ముఖ్యమంత్రి చేసేందుకు పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలన్నారు.అనంతరం సభా వేదికపై ప్రజలకు అభివాదం చేశారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు కరచాలనం చేశారు. కేసీఆర్ పాలనలో లక్ష కోట్ల ప్రజా ధనం దోపిడీ: డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం1.20 లక్షల కోట్ల ప్రజా ధనాన్ని లూటీ చేసిందని బహుజన్ సమాజ్ పార్టీరాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడానికి ప్రధాన కారణం కేసీఆర్ 30 శాతం కమీషన్లేనని అన్నారు. త్యాగాల తెలంగాణలో కేసీఆర్ నియంత పాలన సాగిస్తున్నారని అన్నారు.1300 మంది విద్యార్థులు అమరులైతే వారి ఆకాంక్షలు నెరవేర్చడంలో కేసీఆర్ విఫలమైందన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న ఉక్కు మహిళ మాయావతి నాయకత్వంలో పార్టీ దేశవ్యాప్తంగా మరింత బలపడుతుందని అన్నారు.సభకు వచ్చే కార్యకర్తలకు అడుగడుగునా పోలీసులు అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. బహుజనులకు రాజ్యాధికారం బీఎస్పీతోనే సాధ్యమన్న ఆయన సూర్యాపేటలో వట్టే జానయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ దోపిడీ ప్రభుత్వాన్ని ఓడించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.



# బీఆరెస్ పాలనలో సర్పంచులు పుస్తెలు తాకట్టు పెట్టుకున్నారు

**- మల్ రెడ్డి కాదు అతను మాల్ రెడ్డి**
**- గిరిజనుల అభివృద్ధి కోసం బిజెపి సమగ్ర ప్రణాళికలు**







ఇబ్రహీంపట్నం, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, యాచారం మండలంలోని పలుగ్రామాల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలు ప్రచార యాత్రకు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా మద్దతు పలుకుతున్నారు. అభ్యర్థి దయానంద్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నో పార్టీలకు మనం అవకాశం ఇచ్చామని, మన దేశాన్ని విశ్వగురువుగా నిలిపిన నరేంద్ర మోదీని బలపరిచేందుకు బీజేపీ కి ఓటు వేయాలని కోరారు. దేశంలో సమూల మార్పు కావాలంటే బిజెపినే గెలిపించుకోవాలన్నారు. తనకు ఓటు వేస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి కి మోడల్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికి మంచిరెడ్డి 15 ఏండ్లు పాలించాడు. అసైన్డ్ భూములు, పట్టా భూములు పేదల దగ్గర బెదిరించి కొనుక్కొని వాటిని కోట్లకు అమ్ముకుంటున్నాడు. ఇప్పుడు అవన్నీ కుమ్మరించి మళ్ళీ గెలిచే ప్రయత్నం చేస్తున్నాడని, నియోజకవర్గంలో అతని ఆటలు సాగవని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రంగారెడ్డి మల్ రెడ్డి కాదు అతను మాల్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. ఎంపిపి కొప్పు సుకన్య భాషా మాట్లాడుతూ బీఆరెస్ ప్రభుత్వం చేసిన ఆరాచకాలే కేసీఆర్ ను ఇంటికి సాగనంపుతాయని అన్నారు. యాచారం మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అవినీతిపరులకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయిందని, ప్రజలు ఎప్పుడో కాంగ్రెస్ ని మరిచిపోయారని, పెయిడ్ మీడియాతో సామాజిక మాధ్యమాల్లో ఊదరగొట్టినంత మాత్రాన ప్రజల్లో ఉన్నట్టు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, ఎన్.యాదగిరి రెడ్డి, బూడిద నర్సింహా రెడ్డి, సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఉపసర్పంచ్ లలిత జంగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్, గోగికార్ రమేష్, బాలవర్ధన్ రెడ్డి, నాగిని యాదయ్య, వి.కృష్ణ, శ్రీధర్ గౌడ్, మాధవాచారి, అంబోజు జగదీష్, వన్నెవాడ రవీందర్ రెడ్డి, సాటు మహేష్, సాటు మల్లేష్, నీలం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బువ్వ పెట్టే బీఆర్ఎస్ కి ఓటు వేస్తారా...?

## కాటేసే కాంగ్రెస్ కి ఓటు వేస్తారా

**- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి**
**- బిఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రజల మ్యానిఫెస్టో**
**- దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ మేనిఫెస్టో**
**- అభివృద్ధి,సంక్షేమానికి ఆకర్షితులై పలువురు పార్టీ లో చేరికలు**






ఇబ్రహీంపట్నం, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రోజు ఉదయం నుండి మంచాల మండలంలోని వేంకటేశ్వర తాండ, దాద్ పల్లి, చీదేడు, రంగాపుర్, ఎల్లమ్మతాండ గ్రామాలలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి రోడ్ షో నిర్వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సేవకుడని,అత్యధిక పించన్లు ఇచ్చి వృద్ధులను ఆదుకుంటున్నారని, రైతు బంధు తో రైతులకు సహాయ పడుతున్నారని, దళిత బంధు ద్వారా దళితుల కుటుంబాలను ఆదుకుంటున్నారని, ఇలా చెప్పుకుంటే అన్ని వర్గాలకు అండగా నిలబడుతున్నారని, గత ప్రభుత్వాలకు అవకాశమిచ్చినా ఏమి చెయ్యలేరని విఫలమయ్యాయని అన్నారు. బిఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రజల మ్యానిఫెస్టో అని, దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ మేనిఫెస్టో రూపొందించారు అన్నారు. ఇందులో కేసీఆర్ భీమా ప్రతి ఇంటికి బీమా పథకం చారిత్మత్మకమైన పథకం అన్నారు. ఈ పథకం అమలు అయితే రాష్ట్రంలోని 90 లక్షల మంది పేద కుటుంబాలకు దీమాగా నిలుస్తుందని వారు తెలిపారు. ఇప్పటిదాకా రాష్ట్రంలో లక్షలాది మంది రైతులకు రైతు బీమాను ప్రభుత్వం అందజేసింది అని, రైతు మరణిస్తే రైతు బీమా ఐదు లక్షల రూపాయలు వారి కుటుంబాలకు భరోసాగా అందజేశారన్నారు. ప్రభుత్వమే ఏటా నాలుగువేల కోట్ల ప్రీమియం చెల్లిస్తున్నదన్నారు. అయితే కొత్తగా అమలు చేస్తున్న మ్యానిఫెస్టోలో ప్రకటించిన కేసీఆర్ బీమా పేదింటికి బీమానిస్తున్నదని తెలిపారు. శ్రామిక వర్గాలు,ఇతర పనులు చేసుకునే వారందరికీ ఉపయోగకరంగా ఉంటుంది అన్నారు. పింఛన్లలో తెలంగాణ దేశానికే మార్గదర్శకంగా దివ్యాంగులకు ఇస్తున్న రూ.4016 ను దశలవారీగా రూ.6,016కు పెంచుతామని, ఆసరా పెన్షన్ రూ 2016, సైతం దశలవారీగా రూ.5,016 పెరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని, పేదలకు కుటుంబాలకు 400 కే సిలిండర్ అందజేస్తామన్నారు. మళ్ళీ అధికారంలోకి వస్తే ఇప్పుడున్న ప్రతి పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తామని మంచిరెడ్డి కిషన్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆయా గ్రామాలలో ఉన్న భూ సమస్యలపై ప్రసంగించారు. అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై రంగాపూర్ నివాసులు మంచాల మండల సీనియర్ నాయకులు కుకుడాల మాధవరెడ్డి, మహిపాల్ రెడ్డి, కిరణ్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి తదితరులు మంచిరెడ్డి సమక్షంలోబీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక భాకాంక్షలు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఇబ్రహీం పట్నం అసెంబ్లీ ఎన్నికలఇంచార్జి తీగలకృష్ణా రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య,స్థానిక ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు, మహిళలు, తధితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు

- మనిషిలో మంచి పరివర్తన తెచ్చే నిలయాలుగా దేవాలయాలు మారాలి
- శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ భద్రపీఠం పునర్ ప్రతిష్టలో శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి
- పురాతన ఆలయాల పునరుద్ధరణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- త్వరలోనే వెంకటేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణం చేసుకుందాం
- మంత్రి జగదీష్ రెడ్డి





సూర్యాపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 22(తీన్మార్ న్యూస్): దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలని అవి మనిషిలో మంచి పరివర్తన తెచ్చే నిలయాలు కావాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో మూలవిరాట్ విగ్రహాల భద్ర పీఠం పునర్ ప్రతిష్ట కార్యక్రమం కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. ఆలయంలో బుధవారం ఉదయం అర్చకులు సంప్రోక్షణ పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించగా మధ్యాహ్నం జీయర్ స్వామి చేతుల మీదుగా విగ్రహ పునర్ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి భక్తులను ఉద్దేశించి ప్రవచిస్తూ దేవాలయాల్లో పూజలు ప్రసాదాలు కాకుండా ఆధ్యాత్మిక కేంద్రాలుగా ఉన్నాయని అవి అందరికీ మంచి చేసేలా ఉపయోగపడాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు వాల్మీకి వ్యాసుడు రాసిన రామాయణం భాగవతం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన సూర్యాపేట శాసనసభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి స్వామి వారి ఆశీస్సులు అందుకొని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. స్వామివారి పరిపూర్ణమైన అనుగ్రహంతో ఇక్కడ అనేక రకాల ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్టుతున్నామని ముందు ముందు కూడా ఇలాగే కొనసాగిస్తామన్నారు. త్వరలోనే వెంకటేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణం చేపట్టుకుందామన్నారు. రామాయణంలో పక్షపక్షాదులను సమానంగా చూసిన చరిత్ర మనదే అన్నారు. రాష్ట్రంలోని పురాతన ఆలయాల పునరుద్ధరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో అహోబిల జీయర్ స్వామి కృష్ణమాచార్యులు, దేవాలయ అర్చకులు నల్లన చక్రవర్తుల, మురళీధరాచార్యులు, నల్లన్ చక్రవర్తుల వేణు గోపాలాచార్యులు, దైవ సేవకులు ఉప్పల గోపాలకృష్ణయ్య, వీర్లపాటి సత్యనారాయణ, కొత్తపేట రామకృష్ణ, కందిమల్ల శంకర్, విజయ్ కుమార్, శ్రీరంగం సోమలక్ష్మి, పద్మ, శ్రీరంగం రాము, తదితరులు పాల్గొన్నారు.

# రంగాపురం గ్రామంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

పెబ్బేరు, నవంబర్ 22(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాయని మండల యువజన కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య అన్నారు. బుధవారం పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో రాంచంద్రారెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వెంటనే రూ.500/- లకు వంట గ్యాస్, మహిళలకు ఉచిత బస్ పాస్, ఇందిరమ్మ పథకం కింద ఇల్లు కట్టుకోడానికి రూ. 5 లక్షలు, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కావలి చిన్నోడు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు వెంకటేష్, బాపన్ పల్లి రమేష్, బెరికి లక్ష్మణ్, పిట్ట నాగేంద్రం, ఆటో బాలస్వామి, రాంపోగు




ఆంజనేయులు, వీరబాబు, పిట్ట రాముడు, మసీద్ శివ,బాపన్ పల్లి వీరన్న, పెద్దింటి రాజ్ కుమార్, యాదవ సంఘము యూత్ ప్రెసిడెంట్ రాములు, మహిళా సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దొరని గడీలోనే బంధించి శాశ్వతంగా రాజకీయ సమాధి చేయాలి

- పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



పాలేరు ప్రతినిధి, నవంబర్ 22(తీన్మార్ న్యూస్): దొరని గడీలోనే బంధించి శాశ్వతంగా రాజకీయ సమాధి చేయాలని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని ముజ్జుగూడెం, అనాసాగరం, కొత్త కొత్తూరు తిరుమల పురం, పైనంపల్లి రామ చంద్రపురం, సుర్దేపల్లి మద్రాజుపల్లి, చెన్నారం, బోదుల బండ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ సాధించుకున్న తెలంగాణా లో కేసీఆర్ ప్రజల సొమ్ము దోచుకుంటున్నాడన్నారు. దొరని గడీలోనే బంధించి శాశ్వతంగా రాజకీయ సమాధి చేయాలనీ పిలుపునిచ్చారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చిన మొదటి సంవత్సరం లోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని, అలాగే పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం లో నాణ్యమైన సన్నబియ్యం అందిస్తుందన్నారు. కేసీఆర్ దోపిడీని రోజూ ప్రశ్నిస్తున్నామని రేవంత్ రెడ్డిని, నన్ను ఓడించడానికి డబ్బుల సంచులు పంపిస్తున్నాడన్నారు. ఆ డబ్బును మీరు తీసుకొని ఓటు మాత్రం



హస్తం గుర్తుకు ఓటేసి మీ గుండెల్లో ఉన్న శ్రీనన్న ను గెలిపించలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిషరిస్తామనన్నారు. డిసెంబర్ తొమ్మిది న కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయబోతున్నాడన్నారు. రాబోయేది ఇందిరమ్మ రాజ్యమే అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు. నేలకొండపల్లి ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీలో చేరిక.. నేలకొండపల్లి మండలం అనాసాగరం లో ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ జోగుపర్తి వీరభద్రయ్య పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిర్లా ఐలయ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొప్పిడి మల్లారెడ్డి





భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 22(తీన్మార్ న్యూస్): ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిర్లా ఐలయ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొప్పిడి మల్లారెడ్డి అన్నారు. మోటకొండూరు మండలంలోని చందేపల్లి గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులు గంగరాజు సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బొప్పిడి మల్లారెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీకి అధికారాన్ని ఇచ్చిన రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని వాళ్లు సంపాదించుకోవడామే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. రాష్ట్రంలో విపరీతమైన అవినీతి, కుంభకోణాలు తప్ప బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే కాంగ్రెస్ పార్టీ లో టి ఆర్ ఎస్ పార్టీని విలీనం చేస్తాని మోసం చేశాడని, దళితుని ముఖ్యమంత్రిని చేస్తా అని మోసం చేశాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మరియు కాంగ్రెస్ ఆరు గ్యారంటీ లను అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దూదిపాల శ్రీనివాస్ రెడ్డి, బొల్లెపల్లి శ్రీనివాస్, సుదగాని శ్రీనివాస్, గుండ్లపల్లి శ్రీశైలం, కందరపు కిష్టయ్య, దూదిపాల తిరుపతిరెడ్డి, బొట్ల సంజీవ, పడకంటి కృష్ణ చారి, గంగరాజు రాములు, పానుగంటి దేవేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు, గంగరాజు మహేష్, ఎలిమినేటి లాలయ్య, గంగరాజు శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పుడున్న నాయకులు ఎందులో సమవుజ్జిలు కారు

- ఎన్నికల ప్రచారంలో మేఘారెడ్డికి గ్రామ గ్రామాన ఘన స్వాగతం
- దప్పు వాయిద్యాల మోత మధ్యన నృత్యాలు
- స్వాగతం పలికిన మహిళలు పెద్దలు యువకు లు
- బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెసులో చేరిన యువకులు మహిళలు





పెబ్బేరు, నవంబర్ 22(తీన్మార్ న్యూస్): అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘారెడ్డి బుధవారం పెబ్బేరు మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మొదటగా తోమాలపల్లి నుంచి తన ప్రచారాన్ని ప్రారంభించి వై శాఖాపురం కొత్తూరు, రాంపురం, పాతపల్లి, తిప్పాయిపల్లి, అయ్యవారిపల్లి కంచిరావుపల్లి, తండాలలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న మేఘారెడ్డికి గ్రామస్తులు మహిళలు పెద్దలు యువకులు డప్పు వాయిద్యాలతో బాణాసంచా కాల్చి నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న బీఆర్ఎస్ నాయకుడు మంత్రి తనకు ఎందులోనూ సమఉజ్జి కాదని తాను 10 సంవత్సరాలు సర్పంచ్ గాను మరో ఐదేళ్లు ఎంపీపీగా ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నానని గత 30 ఏళ్లుగా రాజకీయాలు చేస్తున్నానని సర్పంచ్ వార్డ్ మెంబర్ గెలవని నాయకులు తెలంగాణ ఉద్యమం ముసుగులో ఎమ్మెల్యేగా గెలిచి నేడు మిడిసి పడడం సరికాదన్నారు. చార్జీలకు లేక ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే వ్యక్తులకు నేడు కోట్ల రూపాయల ఆస్తులు ఎలా సమకూరాయని ఆయన ప్రశ్నించారు. తాను ఎక్కడ కూడా అవినీతికి పాల్పడలేదని అవినీతికి పాల్పడే వ్యక్తులు ఎవరో నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. ఈ సందర్భంగా గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున యువకులు మహిళలు పెద్దలు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వై శాఖాపురంలో కావలి కారుల సంఘం రాష్ట్ర నాయకులు గోవిందు, పెబ్బేరులో వీఎస్ కే యూత్ సభ్యులు 300 మంది శాఖాపురం గ్రామానికి చెందిన 103 మంది మహిళలతో పాటు పలువురు కార్యకర్తలు నాయకులు పార్టీలో చేరారు. వీరికి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈనెల 30 తారీఖున జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు అమలు అవుతాయని మహిళలకు 2,500 ఆర్థిక సహాయం ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం రైతు భరోసా వరి ధాన్యం క్వింటాలుకు ప్రస్తావిస్తున్న 2000 రూపాయలకు 500 కలిపి 2500 రూపాయలు ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇంటికి ఆరు లక్షల ఆర్థిక సహాయం అర్హులైన ప్రతి ఒక్కరికి 4000 పింఛను రెండు లక్షల ఉద్యోగాలతో పాటు అనేక పథకాలను అమలు చేస్తుందని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తనను దీవించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, పెబ్బేరు మండల అధ్యక్షులు విజయ వర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, రాంచంద్రారెడ్డి సురేందర్ గౌడ్, పాతపల్లి సర్పంచ్ రవీందర్ నాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వట్టే జానయ్య యాదవ్ కు టిడిపి మద్దతు

- నియోజకవర్గ వ్యాప్తంగా బిఎస్పీకి మద్దతు తెలిపిన టిడిపి శ్రేణులు
- టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి నాతాల రామిరెడ్డి





సూర్యాపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 22(తీన్మార్ న్యూస్): సూర్యాపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ బీఎస్పీ పార్టీకి మద్దతు తెలిపింది. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నాతాల రామిరెడ్డి బిఎస్పి పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనుల కోసం పోరాటం చేస్తున్న బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గెలుపు కోసం ప్రతి టిడిపి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ పార్టీ బడుగు బలహీన వర్గాలను వంచిస్తుందని అన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో బీఎస్పీ పార్టీని ఏనుగు గుర్తుకు ఓటు వేసి జానయ్య యాదవ్ ని గెలిపించాలని కోరారు. అనంతరం బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ అభివృద్ధి ముసుగులో అవినీతికి పాల్పడుతున్న మంత్రి జగదీశ్ రెడ్డి కి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. గత నాయకుల పాలనలో సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు విసిగి విరక్తి చెందారని అన్నారు. విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ జిల్లా పార్లమెంట్ కార్యదర్శులు ధరావత్ వెంకన్న నాయక్, సైదమ్మ, సూర్యాపేట టౌన్ అధ్యక్షులు గాజుల వెంకన్న, సూర్యాపేట రూరల్ మండల అధ్యక్షులు సౌడోజు వీరాచారి, ఆత్మకూరు మండల కార్యదర్శి ఏర్పుల లింగయ్య, చివ్వెంల మండల కార్యదర్శి చిలకమర్రి గోవిందా చారి, పెన్ పహాడ్ మండల కార్యదర్శి జనార్ధన చారి, ఉమ్మడి నల్గొండ జిల్లా పార్లమెంటు యూత్ అధ్యక్షులు పెదపోలు వినోద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో దొంతికుంటతండా

- కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి నిరంజన్ రెడ్డిని గెలిపించండి
- మంత్రి కూతుర్లు డాక్టర్ ప్రత్యూష, తేజశ్వని



వనపర్తి టౌన్, నవంబర్ 22(తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తండా లో అన్ని వసతులు కల్పించి అభివృద్ధి పథంలో దొంతికుంట తండా ముందుకు సాగుతుందని మంత్రి కూతుర్లు డాక్టర్ ప్రత్యూష, తేజశ్వనీ అన్నారు. బుధవారం ఖిల్లా ఘనపురం మండలం దొంతికుంట తండాలో వారు స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ 8 కోట్ల 75 లక్షలతో పిఆర్ రోడ్డు నుండి కుంట ముందరి తండా వరకు, రూ 1 కోటి 66 లక్షలతో 33 మంది రెండు పడకల గదులు, రూ 5లక్షలతో కామన్ హల్ నిర్మాణం, రూ 2 కోట్ల తో హైమాస్ లైట్లు, రూ 51 లక్షలతో 14 సిసి రోడ్లను నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి పనులను మంత్రి నిరంజన్ రెడ్డి చేసి మీ ముందు పెట్టారని వారు వివరించారు. ఈ నెల 30 వ తేదీన 2 వ నెంబర్ మీద కారు గుర్తు, మంత్రి నిరంజన్ రెడ్డి ఫోటో, పేరు ఉంటుంది భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలను విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ పిన్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తుడిమేగారెడ్డి గెలుపుకై పాదయాత్ర

- సుగూర్ నుంచి వనపర్తి వరకు పాదయాత్ర ప్రారంభించిన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ శివ



వనపర్తి టౌన్, నవంబర్ 22(తీన్మార్ న్యూస్): వనపర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూడిమెగా రెడ్డి గెలవాలని వనపర్తి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సూగూర్ శివ, సూగూరు నుంచి వనపర్తి వరకు పాదయాత్ర ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో శివకుమార్ మాట్లాడుతూ టుడే మెగా రెడ్డి గెలుపుకై పాదయాత్ర చేస్తున్నట్లు మరియు ఎన్నికల్లో ఒక కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మెగారెడ్డి నీ గెలిపించాలని కోరారు.

# ప్రజల మనిషిని గెలిపించండి

**– దాస్యం రేవతి భాస్కర్**

**అతిథి ఆశ్రమంలో దాస్యం వినయ్ భాస్కర్ జన్మదిన వేడుకలు**




వరంగల్, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని ఎనిమిదవ డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ తరఫున పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభుత్వ చీఫ్ వీప్ దాస్యం వినయ్ భాస్కర్ సతీమణి దాస్యం రేవతి భాస్కర్ ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల మనిషి ప్రజానాయకుడు అందరికీ అందుబాటులో ఉండే నాయకుడు వినయ్ భాస్కర్ అని, వినయ్ భాస్కర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఎక్కడికెళ్లినా ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దాస్యం వినయ్ భాస్కర్ జన్మదిన సందర్భంగా హనుమకొండ రెడ్డి కాలనీ లోని అతిథి మానసిక వికలాంగుల గృహంలో పిల్లలతో దాస్యం రేవతి మరియు తాడిశెట్టి క్రాంతి కుమార్ వారి టీం అందరు కలిసి వినయ్ భాస్కర్ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేయడం జరిగింది మరియు పిల్లలకు బిస్కెట్లు పండ్లు, దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారికి భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూకంటి రవీందర్ , డీకొండ రంజిత్, నలుబోలా అమరేందర్, నలుబోలా రవి కుమార్, సంజయ్, రవళి, సౌజన్య,నాగలక్ష్మి,స్వప్న రాణి, ప్రసన్న, సుధీర్, నితిన్, రఘువీర్, కృష్ణ గౌడ్, సాయి తేజ, రవి , రాఖీ గౌతం తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం తాడిశెట్టి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో కొత్తూరు జెండా దగ్గర మరియు తెలంగాణ తల్లి విగ్రహం మర్కజి స్కూల్ సెంటర్ వద్ద వినయ్ భాస్కర్ జన్మదిన వేడుకలను నిర్వహించి, పిల్లలకు కేక్ పంపిణీ చేయడం జరిగింది.

# ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునాలి

***– పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ సోమేష్ మిశ్రా***



పెబ్బేరు, నవంబర్ 22(తీన్మార్ న్యూస్): ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా జిల్లాలో పకడ్బంది భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ సోమేష్ మిశ్రా అన్నారు. ఈ సందర్భంగా బుధవారం పెబ్బేరు పురపాలక సంఘంలో పోలింగ్ స్టేషన్ లను సందర్శించారు. అన్నీ పోలింగ్ స్టేషన్ లలో తిరిగి మౌలిక వసతులను మరియు పోలింగ్ స్టేషన్ లలో వోటర్ ల సంఖ్య ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునెలా తగిన బందోబస్తు చర్యలను తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబు, మరియు మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ

**– కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా విలాసాగరం పృథ్వీరాజ్**



కరీంనగర్, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్) జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, ఉమ్మడి జిల్లా కన్వీనర్ శ్రీరాముల రమేష్, స్టేట్ మీడియా కార్యదర్శి ఆకుల సంజీవరావు ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు విలాసాగరం పృథ్వీరాజును నియమించి నట్లు జాతీయ జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్.హెచ్.ఆర్.సి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాసం సుధాకర్ ప్రకటించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏర్పడిన జాతీయ మానవ హక్కుల కమిటీ విధివిధానాలను జిల్లా వ్యాప్తంగా తీసుకెళ్లాలని జిల్లా అధ్యక్షులు మాసం సుధాకర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన విలాసాగరం పృథ్వీరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



సూర్యాపేట, నవంబర్ 22(తీన్మార్ న్యూస్): కార్తీక మాసములో నియమ నిబంధనలు పాటిస్తూ నలబై రోజుల పాటు దీక్షలో ఉండే అయ్యప్ప స్వాములకు ప్రతిరోజు అన్నదానం కార్యక్రమం హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి,నవరస యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో వాడకట్టు ఆంజనేయులు రూప దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అయ్యప్ప స్వాములు, ఆంజనేయ ఇతర దీక్షా స్వాములకు బుధవారం అన్నదానం కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో నిర్వహించారు. ఈ సందర్భం వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,

అయ్యప్ప స్వామి అందరిని చల్లగా చూడాలని అన్నారు. అన్నదానం మహాదానమని అన్నదానం పరబ్రహ్మ స్వరూపమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాడకట్టు పూర్ణ,సాయి, సంతోష్, మౌనిక, తొనుకునూరు స్వప్న, ప్రవీణ్, గోరంట్ల సంపత్, బొడ్రాయి బజార్ మిత్ర బృందం, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి రూ.10000/- వేల ఆర్ధిక సహాయం అంధజేత

**– గొప్ప మనసు చాటుకున్న పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు**



ఇబ్రహీంపట్నం, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): బాధిత కుటుంబానికి రూ. 10000/– వేల రూపాయలను పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు ఆర్థిక సహాయం అందజేసి తన గొప్ప మనసును చాటుకున్నారు. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్మెట్ మండలం, అనాజ్‌పూర్ గ్రామానికి చెందిన ఉప్పల ప్రభాకర్ కొంతకాలంగా అనారోగ్యానికి గురై ఇటీవల మరణించారు. ప్రభాకర్ కి భార్య అనిత, ఒక కూతురు మీనాక్షి, కుమారుడు విగ్నేష్ ఉన్నారు. ప్రభాకర్ మరణంతో పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబం పోషణ లేక దీనస్థితిలో ఉండటంతో మిత్రుల ద్వారా ఆ విషయాన్ని తెలుసుకున్న పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు బుధవారం అనాజిపురం గ్రామానికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10000/–వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేశారు. అన్ని విధాలుగా తమ కుటుంబాన్ని ఆదుకుంటామని వారికి హామీ ఇచ్చారు. అదేవిధంగా పిల్లల చదువుల కోసం మరింత ఆర్థిక సాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో చైర్మన్ పడాల ముత్తు సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్దె నిరంజన్ రెడ్డి విజయానికి బాటలు

**– ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు**

**– ప్రజల మేలు కోరే నాయకుడు నీళ్ల నిరంజన్ రెడ్డి**

**– పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గౌని బుచ్చారెడ్డి**



వనపర్తి టౌన్, నవంబర్ 22(తీన్మార్ న్యూస్): వనపర్తి నియోజకవర్గం నీళ్ల నిరంజన్ రెడ్డి మంత్రిగా బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాల లోపే వనపర్తిని అనేక విధాలుగా అభివృద్ధి చేశారు. వనపర్తిగా పేరు ఉన్న నియోజకవర్గాన్ని విద్యాపర్తి గా పేరు మార్చిన ఘనత నీళ్ల నిరంజన్ రెడ్డికి దక్కింది. వనపర్తి నియోజకవర్గానికి అనేక కళాశాలలు, మరియు పరిశ్రమలు తీసుకువచ్చాడు. తెలంగాణ రాష్ట్రంలోని అత్యధికంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎంఆర్ చెక్కులను అత్యధికంగా అందుకున్న నియోజకవర్గ ఒక వనపర్తి నియోజకవర్గం మాత్రమే. ఇతర నియోజకవర్గాలు వనపర్తిని చూసి అసూయపడేలా రూపురేఖలు మార్చిన ఘనత ఒక నీళ్ల నిరంజన్ రెడ్డికి దక్కిందని గౌని బుచ్చారెడ్డి అన్నారు. ఈనెల 30 తారీఖున జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి, వేయించి భారీ మెజార్టీతో నిరంజన్ రెడ్డిని గెలిపించి, అభివృద్ధికి తోడ్పడాలని బుచ్చారెడ్డి పేర్కొన్నారు.

# రహదారి పనులకు పంచాయతీ ట్యాంకర్!



మందమర్రి:మందమర్రి మండలం శంకర్‌పల్లి గ్రామంలో పంచాయతీకి మంజూరైన ట్యాంకర్‌ను ప్రజాప్రతినిధి నూతనంగా నిర్మిస్తున్న రహదారి పనులకు వినియోగిస్తుండడం వివాదాస్పదంగా మారింది. గ్రామంలో 150 మీటర్ల సీసీ రహదారి నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ. 7 లక్షలు మంజూరయ్యాయి. ఈ క్రమంలో గ్రామ సర్పంచి రహదారి పనులను నాలుగు రోజుల క్రితం ప్రారంభించారు. దీనికోసం పంచాయతీకి మంజూరైన నీటి ట్యాంకర్ (వేరొక ట్రాక్టర్ ఇంజన్‌తో)ను వినియోగించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ అవసరాలకు వినియోగించాల్సిన నీటి ట్యాంకర్‌ను ఇతర పనులకు ఉపయోగిస్తున్నా అధికారులు, ప్రజాప్రతిని ధులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు అన్నారు. ఈ విషయమై సర్పంచి సదిని వివరణ కోరగా చాలా మండలాల్లో ఇలాగే వినియోగిస్తున్నారని, ఇది పెద్ద విషయమేమి కాదన్నారు. అనంతరం ఎంపీడీవో శశికళను వివరణ కోరగా ట్యాంకర్‌ను అలా వాడకూడదని, ఇందుకు సంబంధించి చర్యలు తీసుకుంటామన్నారు.

# డంప్ యార్డులు శుభ్రం!

**నిధులు విడుదల చేసిన పురపాలక శాఖ**



కొత్తగూడెం : పరిసరాలను సుందరంగా మార్చేందుకు పురపాలక శాఖ నడుం బిగించింది. డంప్ యార్డుల రూపురేఖల్ని మార్చాలన్న యోచన, ఇందుకు సంబంధించిన ఉత్తర్వు గతేడాది ఏప్రిల్‌లో విడుదలైనా కసరత్తు పూర్తయ్యే వరకు దాదాపు ఏడాది పట్టింది. కొద్ది రోజుల క్రితం కొత్తగూడెం పురపాలక డంప్ యార్డులో చెత్త శుద్ధి పనులు ప్రారంభమయ్యాయి. కొత్తగూడెం పురపాలకంలో వారం క్రితం శుద్ధి పనులు ప్రారంభమయ్యాయి. మిగిలిన చోట్లా కొద్ది రోజుల్లో ప్రారంభించే వీలుంది. వర్షాకాలంలోపు ఈ పనులు పూర్తయితే డంపింగ్ యార్డులో ఉద్యానం, డీఆర్‌సీసీ, కంపోస్ట్ యార్డు అందుబాటులోకి రానున్నాయి. డంప్‌యార్డు పరిసరాలు సర్వాంగ సుందరంగా మారుతాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 132 పురపాలక సంఘాలను క్లస్టర్‌లుగా విభజించి వాటిల్లో డంప్‌యార్డుల శుద్ధి బాధ్యతలు పలు ఏజెన్సీలకు అప్పగించారు. భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల పరిధిలోని 12 పురపాలక సంఘాలను ఎంఎస్ క్యూబ్ బయో ఎనర్జీ ప్రైవేటు లిమిటెడ్ సంస్థకు అప్పగించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన తర్వాత ఏజెన్సీ ప్రతినిధులు నివేదికను సీడీఎంఏకు అప్పగించారు. ఉన్నతాధికారుల అనుమతితో పనులు ప్రారంభించారు.

# అక్రమ కేసులు ఎత్తివేయాల్సిందే

మరికల్, : ఇథనాల్ కంపెనీ రద్దు కోసం పోరాటం చేస్తున్న చిత్తనూర్ యువక మండలి సభ్యులపై, దళిత మహిళపై అక్రమ కేసులు పెట్టి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్న కంపెనీ ఏర్పాటు వాదులకు మద్దతు తెలుపుతున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని అఖిలభారత కుల అసమానత నిర్మూలన పోరాట సమితి అధ్యక్షుడు బండారి లక్ష్మయ్య అన్నారు. చిత్తనూర్ గ్రామం నుంచి ప్రారంభమైన పాదయాత్ర మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా ఇందిరాగాంధీ చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ.. గత నెల ఫిబ్రవరి 11న ప్రారంభమైన పాదయాత్ర 11 రోజులపాటు సాగి చివరికి ఫిబ్రవరి 21న ఆత్మకూర్‌లో సభతో ముగిసిందన్నారు. మహిళలతో ప్రత్యేకంగా పాదయాత్ర చేయించామన్నారు. అందుకుగాను అమాయక ప్రజలపై కొందరు అక్రమ కేసులు పెట్టి నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఇథనాల్ కంపెనీ రద్దుకోసం జరిగిన ప్రజా పోరాటంలో చిత్తనూర్ గ్రామ మహిళల పోరాట పటిమ, అంకితభావాలను సహించలేని కంపెనీ యజమాన్యం కుట్రపూరితంగా తమ అనుచరులు, మహిళలపై, పేద ప్రజలపై దాడి చేశారన్నారు. అక్రమ కేసులు పెట్టి సామాన్య ప్రజలను ఇబ్బందిపెట్టడం చాలా దారుణమన్నారు. వెంటనే వారిపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కంపెనీ రద్దు చేసే వరకు ఈ పోరాటం ఆగదని పిలుపునిచ్చారు. పాదయాత్రలో ప్రజలు, రైతులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. థనాల్ కంపెనీ రద్దుకో సం జరిగిన ప్రజా పోరాటంలో చిత్తనూర్ గ్రామ మహిళల పోరాట పటిమ, అంకితభావాలను సహించలేని కంపెనీ యజమాన్యం కుట్రపూరితంగా తమ అనుచరులు, మహిళలపై, పేద ప్రజలపై దాడి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవచారి, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ నాగేష్, కంపెనీ వ్యతిరేక కమిటీ సభ్యులు వెంకట్రాములు, సుదర్శన్, మురళీ, చింతలయ్య రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ఎన్నికల పరిశీలకుల సందర్శన




ఆలేరు, నవంబర్ 22(తీన్మార్ న్యూస్): మండలంలోని కొలనుపాకలో ఎన్నికల ప్రక్రియను బుధవారం కేంద్ర ఎన్నికల పరిశీలకులు విపుల్ కుమార్, రాకేష్ కుమార్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలతో మాట్లాడి ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా ప్రజలంతా ఓటు వేయాలని సూచించారు. కేంద్ర పరిశీల కుల వెంట ఏసిపి శివరాం రెడ్డి, ఎస్సై వెంకట శ్రీను, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల ఎంపిడిఓ ఇంట్లో భారీ చోరీ



నేరేడుచర్ల, నవంబర్ 22(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల ఎంపీడీవో పొట్టబత్తుల శంకరయ్య తండ్రి జనార్ధన్ వయసు 38 సంవత్సరాలు, ఎంపీడీవో గా విధులు నిర్వర్తిస్తూ నేరేడుచర్ల లోని ఆటోనగర్ కాలనీలో అంజలి స్కూల్ దగ్గర నివాసం ఉంటున్నారు. ఈ నెల 18న తన ఇంటి నుంచి బయలుదేరి సొంత పనిమీద నకిరేకల్ పట్టణం వెళ్లారు. తిరిగి 20వ తేదీన రాత్రి నేడు జల్లులను తన ఇంటి వద్దకు వచ్చేసరికి ఇంటి ప్రవేశద్వారం తలుపు పగలగొట్టి తలుపు లేకుండా తాళం లేకుండా తలుపులు దగ్గరికి మూసి ఉన్నాయి. లోపలికి వెళ్లి బెడ్ రూమ్ చూసేసరికి బీరువా ఫ్రిజ్ డోర్ ఓపెన్ చేసి ఉన్నాయి. బీరువాలో సుమారు బంగారపు నల్లపూసల గొలుసు 20 గ్రాములు బంగారపు చెవి దిద్దులు, 5 గ్రాములు వెండి పట్టీలు, 200 గ్రాములు వెండి గిన్నెలు రెండు, 150 గ్రాములు వెండి రెండు చెంచాలు రెండు, 100 గ్రాములు నగదు రూ. 6300/– నగదు ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. అతని ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ చేసి దర్యాప్తు ప్రారంబించినట్లు పోలీసులు తెలిపారు.

# అప్పటికి, ఇప్పటికీ వనపర్తి ఎట్లాయింది



**– అభివృద్ధి చేసే నాయకుడిని మరోసారి ఆశీర్వదించాలి**

**– భారీ మెజారిటీతో ఆదరించండి**

**– కౌన్సిలర్ గోపి బాబు**

వనపర్తి టౌన్, నవంబర్ 22 (తీన్మార్ న్యూస్): కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణ అనేక విధాలుగా అభివృద్ధి పథంలో నడుస్తుంది. అభివృద్ధి చేసే నాయకుడికి పట్టం కడితే నియోజకవర్గం అభివృద్ధి పథంలో తడిపిస్తాడు. వనపర్తి నియోజకవర్గంలోని గతంలో అసమర్థుల పరిపాలన వలన వనపర్తి నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధి పనులకు నోచుకోలేదు. నిరంజన్ రెడ్డి గెలిచిన నాలుగు సంవత్సరాల లోపు వనపర్తి పట్టణాన్ని అనేక విధాలుగా చేసి చూపించాడు. వనపర్తి నియోజకవర్గం అనేక కళాశాలలు తీసుకువచ్చిన ఘనత ఒక నిరంజన్ రెడ్డికి దక్కిందని గోపి బాబు పేర్కొన్నారు. జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి, వేయించి రెండోసారి నిరంజన్ రెడ్డిని మరల భారీ మెజార్టీతో గెలిపించాలని గోపి బాబు కోరారు.

# నేరేడుచర్లలో దొంగల బీభత్సం

నేరేడుచర్ల,అక్టోబర్ 22(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోరాయి కిరణ్ కుమార్ తండ్రిమట్టయ్య తండ్రి మట్టయ్య జనగాబాయి నేరేడుచర్ల అనే అతను పోలీస్ స్టేషన్కు వచ్చి అతని అమ్మగారైన రాయి సైదమ్మ భర్త మట్టయ్య వయసు 70 సంవత్సరాలు ఇంటి వద్ద ఉండగా రాత్రి సుమారు 8 గంటల సమయంలో ఆమె ఇంటి ముందు ఉండగా ఎవరో ఒక గుర్తు తెలియని వ్యక్తి అక్కడికి వచ్చి సైదమ్మతో మాయ మాటలు చెప్పి ఆమెను మభ్యపెట్టి ఆమె మెడలో ఉన్నటువంటి రెండు తులాల పుస్తెలతాడు రెండు తులాల నల్లపూసలతాడు మెడలో నుంచి అపహరించుకొని పోయి నారు అని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఊరికో సంఘం.. లక్ష్యం ఆమడ దూరం



ధన్వాడ: ఊరికో మత్స్య కార్మికుల సహకార సంఘం ఏర్పాటు లక్ష్యం జిల్లాలో దూరం తగ్గడం లేదు. సంఘం ఉంటేనే సంక్షేమ పథకాలు వర్తిస్తాయని, కార్మికులుగా గుర్తింపు పొందేందుకు తర్ఫీదు ఇస్తామని చెబుతూ మత్స్యశాఖాధికారులు విస్తృతంగా ప్రచారం చేస్తున్న కార్మికులు మాత్రం ముందుకు రావడం లేదు. దీంతో ఆశించిన లక్ష్యం ఆమడ దూరంలోనే నిలిచింది. గతంలో అయితే.. : గతంలో అయితే మత్స్య కార్మికులు ఉన్న పెద్ద పెద్ద గ్రామాల్లోనే సంఘాలు ఉండేవి. మిగతా చోట్ల కుంటలు, గుర్తింపు పొందని చెరువులన్నీ గ్రామ పంచాయతీ పాలకుల ఆధిపత్యంలో ఉండేవి. వీటిలో చేపలు వదలాలన్న, పట్టుకోవాలన్న గ్రామ పంచాయతీ పాలకుల అనుమతి తప్పనిసరిగా ఉండేది. దీని వల్ల మత్స్య కార్మికులకు ఉపయోగం లేదన్న ఉద్దేశంతో ప్రభుత్వం విధి విధానాలను మార్చి గ్రామ పంచాయతీల ఆధిపత్యాన్ని తగ్గించింది. మత్స్య కార్మికులకు అప్పగింత : జిల్లాలో జియో ట్యాగింగ్ అయిన కుంటలు చెరువులు మొత్తం 977 ఉన్నాయి. వీటన్నింటిలో మత్స్య సంపదను పెంచి కార్మికులు ఉపాధి పొందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి ఊరికో మత్స్య సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనిక నుగుణంగా చర్యలు చేపట్టాల్సిందిగా మత్స్యశాఖాధికారులను ఆదేశించింది. సంఘం ఏర్పాటు కావాలంటే ముందు సభ్యులుగా అర్హత సాధించాలి. చేపలు పట్టడంలోని మెళకువలు నేర్చుకోవాలి. ఈత రావాలి. వీటన్నింటిపై శిక్షణ ఇచ్చేందుకు మత్స్యశాఖ నలుగురు శిక్షకులను సిద్ధం చేసింది. జిల్లాలోని ప్రతి గ్రామంలో కార్మికులు ఉన్న సంఘాల ఏర్పాటు ముందుకు రావడం లేదు. మత్స్య కార్మికుడిగా అర్హత సాధించి సభ్యులుగా నమోదై సంఘాలను ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వ పరంగా కార్మికులకు అందే సంక్షేమ పథకాలు వర్తిస్తాయని చెబు తున్న ముందుకు రావడం లేదు. జిల్లాలో మొత్తం 280 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ లెక్కన 280 మత్స్య సహకార సంఘాలు ఏర్పాటు చేయాలి. అయితే ఇప్పటివరకు 120 సంఘాలే ఉన్నాయి. వీటిలో తొమ్మిది మాత్రమే మహిళా సంఘాలు కలవు. పరిమితి లేకుండా మహిళా సంఘాలను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉన్న ఉపయోగించుకోవడం లేదు. ప్రస్తుతం 50 శాతంలోపే సంఘాలు ఉండటంతో అత్యధిక గ్రామాల్లోని మత్స్య కార్మికులు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్నారు. అన్ని గ్రామాల్లోని కార్మికులు మత్స్యశాఖ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల్లో లబ్ధిదారులు కావాలంటే ఇకనైన గ్రామ గ్రామాన మత్స్య సహకార సంఘాల్ని ఏర్పాటు చేసుకోవాలి. ఈ విషయంలో అధికా రులే కాకుండా మత్స్య సహకార సంఘాల నాయకులు బాధ్యతగా భావించి కృషి చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం మత్స్యకార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఊరికో మత్స్యసహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించింది. దీనికి అనుగుణంగా కొత్త సంఘాల ఏర్పాటు కోసం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. సభ్యులుగా అర్హత సాధించేందుకు శిక్షణ తీసుకోవాల్సి ఉంటుంది. తర్ఫీదు ఇచ్చేందుకు నలుగురు శిక్షకులను సైతం ఏర్పాటు చేశాం. ఆయా గ్రామాలకు చెందిన కార్మికులు పిలిస్తే వీరిని పంపించి శిక్షణ ఇప్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. సంఘాలుగా ఏర్పాటు అయితే మత్స్యశాఖ అందించే సంక్షేమ పథకాలు వర్తిస్తాయని చెబుతున్నాం. అయిన ఆసక్తి చూపడం లేదు.

# ఎక్కడ చూసినా జ్వరపీడితులే..

**- కిటకిటలాడుతున్న ఆస్పత్రులు**

**పిల్లలు,వృద్ధులపైనే అధిక ప్రభావం**



హైదరాబాద్ :వైరల్ జ్వరాలు వణికిస్తున్నాయి. ఎడతెరిపిలేని దగ్గు, జలుబు సహా వారం పాటు వీడకుండా ఉంటున్న జ్వర లక్షణాలు ప్రజలకు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎక్కడ చూసినా.. ఎవరిని కదిలించినా ఇదే పరిస్థితి. కరోనా లక్షణాలుగా కనిపిస్తున్నా.. భయపడాల్సిన అవసరం లేదని వైద్యనిపుణులు చెబుతున్నారు. పిల్లలు, వృద్ధుల్లోనే బాధితులు ఎక్కువగా ఉండటంతో ఆస్పత్రులన్నీ కిటకిటలాడుతున్నాయి. దగ్గు ఎక్కువ రోజులు తగ్గడం లేదు. హైదరాబాద్ నగరంలోని ఫీవర్ ఆస్పత్రిలో గత వారం ప్రతిరోజూ 600 నుంచి 800 కేసులు ఇలాంటివి నమోదయ్యాయని ఆస్పత్రి అధికారి శంకర్ చెబుతున్నారు. ఇది వైరల్ ఫ్లూ మాత్రమేనని అన్నారు. స్వైన్ ఫ్లూ కేసులుగా కూడా పరిగణించడానికి వీల్లేదన్నారు. అధికారుల సమాచారం మేరకు రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 400 పైగా కేసులు నమోదవుతున్నాయని తెలుస్తోంది. ఐసీఎంఆర్ సూచించినట్టు.. బహిరంగ ప్రదేశాల్లో మాస్కు ధరించడం, ఎప్పటికప్పుడూ చేతులను శుభ్రం చేసుకోవడం, మంచి ఆహారం, శుభ్రమైన మంచినీరు తాగాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రతి పది మందిలో సగం జ్వరపీడితులే ఉన్నారు. సాధారణంగా ఈ సీజన్‌లో ఒక్కో ఆస్పత్రికి రోజులో పది మంది వచ్చే ఔట్‌పేషెంట్లు ఇప్పుడు వంద మందికిపైగా వస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రయివేటు, ప్రభుత్వ ఆస్పత్రులను 'నవతెలంగాణ' సందర్శించగా.. ఎక్కువగా పిల్లల ఆస్పత్రులన్నీ కిక్కిరిసిపోతున్నాయి. ప్రముఖ వైద్యుల అభిప్రాయం ప్రకారం ఆస్పత్రుల్లో చేరే పిల్లలు, ఆపై వయసు వారిలో ఎక్కువమంది జ్వరం, దగ్గు, నిమోనియావంటి లక్షణాలతో వస్తున్నట్టు చెప్పారు. ఇష్టానుసారంగా యాంటీబయాటిక్స్ వాడొద్దని సూచిస్తున్నారు. దీనిపై సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను చూసి భయపడొద్దని ధైర్యం చెబుతున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జ్వరం, పసరికలు, డెంగ్యూ వంటి వాధ్యులొస్తున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో ప్రతి రోజూ 150 మంది ఔట్ పేషెంట్లు వచ్చేవారు. వారం రోజులుగా ఆ సంఖ్య 250కి చేరింది. ఆస్పత్రికి వస్తున్న వారిలో ఎక్కువ శాతం వైరల్ ఫీవర్, డెంగ్యూ, చలిజ్వరం, పసరికలతో బాధపడుతున్నవారే అధికంగా ఉన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోనూ ఇదే పరిస్థితి ఉన్నా. వైద్యానికి ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూస్తున్నామని వైద్యాధికారులు తెలిపారు.సొంతవైద్యం ప్రమాదకరం : డాక్టర్ కె.శివకుమార్, వైద్యనిపుణులు, కరీంనగర్‌పిల్లల విషయంలో తల్లిదండ్రులు సొంత వైద్యం చేయకూడదు. మెడికల్ దుకాణాల్లో ఇచ్చే యాంటీబయాటిక్స్ వాడొద్దు. వైద్యులను సంప్రదించి.. జ్వరం, దగ్గు లక్షణాలను బట్టి వైరస్ ప్రభావం ఏ మేరకు ఉందో నిశితంగా పరిశీలించి వారి సూచన మేరకే మందులు వాడాలి. వాతావరణంలో వచ్చిన మార్పులు, వైరస్ ప్రభావం తీవ్రంగా ఉండటంతో పిల్లల్లో జ్వరం, దగ్గు వారంపాటు ఉంటోంది.

## వృద్ధిచెందిన భూగర్భ జలాలు

# తీరుతున్న వన్య ప్రాణుల దాహార్తి



కమ్మర్‌పల్లి, : మండలంలోని కోనాపూర్ శివారులో నిర్మించిన రాళ్లవాగు స్థానిక రైతుల ధీమాను పెంచుతున్నది. ప్రాజెక్టు నిర్మాణంతో వానకాలంతోపాటు యాసంగిలోనూ సాగునీటికి ఢోకా లేకుండా పోయింది. నిజామాబాద్, జగిత్యాల జిల్లాల సరిహద్దుల్లో నిర్మించిన రాళ్లవాగు ప్రాజెక్టు.. వానకాలంలో రెండు జిల్లాలకూ సాగునీరు అందిస్తుండగా, యాసంగిలో కోనాపూర్‌లో ఉన్న 200 ఎకరాలకు నీటి చింత లేకుండా చేస్తున్నది. ప్రాజెక్టు కారణంగా ఎండాకాలంలో వరిపంటలకు నీరు అందుతుండడంతోపాటు భూగర్భ జలాలు సైతం వృద్ధి చెందుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల్లో బోరుబావుల కింద పంటలు సాగుచేస్తున్న రైతులకు సైతం సాగునీటి ఇబ్బందులు దూరమయ్యాయి. రాళ్లవాగు చుట్టూ దట్టమైన అడవి, కొండలు, గుట్టలు ఉన్నాయి. ఇక్కడ నిత్యం వన్య ప్రాణులు సంచరిస్తాయి. ప్రాజెక్టు కారణంగా మండుటెండల్లోనూ వన్య ప్రాణుల దాహార్తి తీరుతున్నది. వానకాలంలో రాళ్లవాగు ప్రాజెక్టు ఉధృతంగా ప్రవహిస్తుంది. భారీ వర్షాలు కురిస్తే పొంగి పొర్లుతుంది. ఎగువన కిలోమీటర్ల దూరం నుంచి చిన్నచిన్న వాగులు, వంకలు, ఒర్రెలు కలిసి గట్టు పొడిచిన వాగును కలుపుకొని కోనాపూర్ శివారు గుండా ప్రవహించే రాళ్ల వాగుపై ప్రాజెక్టును నిర్మించారు. అప్పటి నుంచి వానాకాలంలో నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో సాగుచేసే 3500 ఎకరాలకు సాగు నీటిని అందించే కీలక ప్రాజెక్టుగా మారింది. లో కోనాపూర్ గ్రామంలో పంటలు సాగుచేసే రైతులకు వరంగా మారింది. సాగునీరు పుష్కలంగా అందుబాటులో ఉండడంతో స్థానిక రైతులు అధికంగా వరి సాగుపై దృష్టిపెట్టారు. కోనాపూర్ పరిధిలో ప్రస్తుత యాసంగిలో 200 ఎకరాలకు పైగా వరి సాగవుతున్నది. బోరు బావుల కింద సాగవుతున్న పంటలకూ ప్రాజెక్టు కారణంగా సాగునీరు అందుబాటులోకి వచ్చింది. రాళ్లవాగు ప్రాజెక్టు సమీపంలోని నిజామాబాద్–జగిత్యాల సరిహద్దు ప్రాంతాల్లో దట్టమైన అడవులు ఉన్నాయి. ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు వన్యప్రాణులకు నెలవు. జింకలు, దుప్పులు, నెమళ్లు, అడవి పందులు తదితర వన్య ప్రాణుల సంచారం అధికంగా ఉంటుంది. చిరుతలు కనిపించిన సందర్భాలూ ఉన్నాయి. ప్రాజెక్టు నిర్మాణానికి ముందు ఎండకాలంలో తాగునీరులేక వన్యప్రాణులు దప్పిక తీర్చుకునేందుకు గ్రామ శివారు, రోడ్లపైకి వచ్చేవి. ఈ క్రమంలో వేటగాళ్ల ఉచ్చులకు చిక్కి మృత్యువాత పడేవి. ప్రాజెక్టు నిర్మాణం తర్వాత చాలా దూరం వరకు బ్యాక్ వాటర్ అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి వన్యప్రాణులు అడవులను విడిచి బయటికి రావడంలేదు. వన్య ప్రాణుల వేట కూడా తగ్గుముఖం పట్టింది.

## వాటర్‌మిలన్‌కు ఫుల్ డిమాండ్..

# రైతులకు సిరులు కురిపిస్తున్న పంట




మంచిర్యాల,: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతులు పండించిన పుచ్చకాయలకు పొరుగురాష్ట్రాలో ఫుల్ డిమాండ్ ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 425 ఎకరాల్లో పచ్చకాయలు సాగు చేయగా, 8500 టన్నుల నుంచి 10,000 టన్నుల వరకు దిగుబడి వచ్చే అవకాశమున్నది. ఇందులో 60 శాతం వరకు లోకల్ మార్కెట్‌లకు వెళ్తుండగా, మిగిలిన 40 శాతం పక్కరాష్ట్రాలకు ఎగుమతి అ వుతున్నది. ఎకరంలో 20 టన్నుల నుంచి 25 టన్నుల దిగుబడి వస్తున్నది. ప్రస్తుతం రైతులు పొలం వద్ద కిలోకు రూ.7 నుంచి రూ.10 చొ ప్పున విక్రయిస్తున్నారు. ఈ లెక్కన ఖర్చులన్నీ పోనూ ఎకరాకు రూ.లక్షకు పైగా ఆదాయం వస్తుంది. విత్తనం వేశాక మూన్నెళ్లకే పంట చేతికి వస్తుండగా, అన్నదాతల్లో ఆసక్తి కనిపిస్తున్నది. పుచ్చకాయకు బహిరంగ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండగా, వ్యాపారులే రైతుల వద్దకు వచ్చి కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. దీంతో రైతులు బయట విక్రయించే ఆలోచన చేయడం లేదు. కానీ రైతు నేరుగా మార్కెట్‌లో లేదా వినియోగదారులకే పుచ్చ విక్రయిస్తే కిలో రూ.20 నుంచి రూ.30 మధ్యలో గిట్టుబాటు అవుతుంది. ఇలా చేస్తే ఆదాయం మూడు నుంచి నాలుగు రెట్లు పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. కానీ నష్టభయంతో రైతులు ఇందుకు ముందుకు రావడం లేదంటున్నారు. మార్చి, ఏప్రిల్‌లో కచ్చితంగా డిమాండ్ ఉంటుందనే విషయాన్ని రైతులు గుర్తించుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నారు. నిర్మల్‌లో జిల్లాలోని ముథోల్, నర్సాపూర్, సారంగాపూర్ మండలాల్లో అధికంగా పుచ్చసాగు అవుతున్నది. ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్, గుడిహత్నూర్, ఇచ్చోడ, బోథ్, ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్, కౌటాల, దహెగాం, బెజ్జూరు,మంచిర్యాల జిల్లాలోని భీమిని, కన్నెపల్లి, నెన్నెల, భీమారం, కోటపల్లి,చెన్నూరు, దండేపల్లి మండలాల్లో పుచ్చ అధికంగా సాగు చేస్తున్నారు. ఆసిఫాబాద్ నుంచి ఒడిశా, మహారాష్ట్రలకు పుచ్చ ఎగుమతి అవుతుండగా, మంచిర్యాల,ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల నుంచి మధ్యప్ర దేశ్, మహారాష్ట్రలకు వెళ్తుంది.రోజూవారీ ఆదాయం వచ్చే పంటలపై రైతులు దృష్టి సారించాలి. కూరగాయాలు, పండ్లు, పూలు సాగు చేస్తే తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు పొందొచ్చు. దీర్ఘకాలిక ఆదాయం ఇచ్చే పామాయిల్ సాగు చేసి అంతరపంటలకు పుచ్చలాంటి తీగ జాతులను వేస్తే ఫలితాలు బాగుంటాయి. రైతులు ఆ దిశగా దృష్టి సారించాలి. వచ్చే సీజన్‌లో ఏ పంటకు డిమాండ్ ఉంటుందో అంచనా వేసి సాగు చేస్తే లాభాలు పొందవచ్చు. గతంతో పోలిస్తే రైతులు పత్తి, వరి కాకుండా నూనెగింజలు, పుచ్చ, కూరగాయాల సాగుకు మొగ్గుచూపుతున్నారు.

# యాసంగి వరి సాగులో రికార్డు



హైదరాబాద్, : యాసంగి వరి సాగులో తెలంగాణ రైతులు సరికొత్త రికార్డు సృష్టించారు. మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో 57.43 లక్షల ఎకరాల్లో వరి వేసి పాత రికార్డులు చెరిపేశారు. ఎలాంటి ప్రకృతి విపత్తులు లేకుండా ఈ యాసంగి సీజన్ సవ్యంగా సాగితే సుమారు కోటిన్నర టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయ్యే అవకాశాలున్నాయని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఈ మేరకు యాసంగి సాగుపై వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి బుధవారం నివేదిక సమర్పించింది. రాష్ట్రంలో వానాకాలంలో వరి సాగు విస్తీర్ణం 64.55 లక్షల ఎకరాలకు చేరుకోగా.. కాస్త అటూఇటుగా యాసంగిలో కూడా అదేస్థాయిలో సాగవుతోంది. 2019–20 యాసంగి సీజన్‌లో 39.31 లక్షల ఎకరాల్లో రైతులు వరి వేశారు. 2020–21లో రికార్డు స్థాయిలో 52.79 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. యాసంగిలో అంత భారీ విస్తీర్ణంలో వరి వేయటం అదే రికార్డు. మరుసటి ఏడాది రాష్ట్ర ప్రభుత్వం వరి సాగుపై ఆంక్షలు విధించింది. దీంతో 2021–22 యాసంగి సీజన్‌లో 35.84 లక్షల ఎకరాల్లోనే వరి సాగైంది. ఈ ఏడాది ప్రభుత్వం నుంచి ఆంక్షలు లేకపోవడంతో మళ్లీ వరి సాగు పెరిగింది. గత రికార్డులను తిరగరాస్తూ ఏకంగా 57.43 లక్షల ఎకరాల్లో రైతులు వరి వేశారు. ఈ యాసంగి వరి సాగులో నల్లగొండ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ఇక్కడ రికార్డు స్థాయిలో 5.56 లక్షల ఎకరాల్లో వరి వేశారు. 4.77 లక్షల ఎకరాల సాగుతో సూర్యాపేట జిల్లా రెండో స్థానం.. 4 లక్షల పైచిలుకు ఎకరాల సాగుతో నిజామాబాద్ జిల్లా మూడో స్థానం..

# రాష్ట్రంలో ఏటా రెండు వేలకు పైగా కిడ్నీ కొత్త కేసులు



హైదరాబాద్,:రాష్ట్రంలో కిడ్నీ జబ్బులు ముదురుతున్నాయి. ఏటా 2 వేలకు పైగా కొత్త కేసులు నమోదవుతున్నాయి. మూత్రపిండాల వైఫల్యంతో బాధపడేవారి సంఖ్య ప్రతి సంవత్సరం భారీ పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. తెలంగాణలో ప్రతి సంవత్సరం 2 వేలకుపైగా కొత్త కేసులు నమోదు కావడం తీవ్రతకు అద్దంపడుతోంది. దాదాపు 3 వేల మంది వరకు మూత్రపిండాల వైఫల్యం (కిడ్నీ ఫెయిల్యూర్) కారణంగా మృత్యువాత పడుతున్నారు. తెలంగాణ ఏర్పడే నాటికి ఆరోగ్యశ్రీ గణాంకాల మేరకు రాష్ట్రంలో 5,598 కిడ్నీ ఫెయిల్యూర్ కేసులున్నాయి. ఆ సంఖ్య 2021 నాటికి ఏకంగా 10848కి పెరిగింది. అంటే ఐదేళ్లలోనే కేసుల సంఖ్య దాదాపుగా రెట్టింపు అయింది. ఇక ప్రైవేటులో నమోదయ్యే కేసులకైతే లెక్కే లేదు. సర్కారీ లెక్కల ప్రకారమే రాష్ట్రంలో 12 వేల మంది కిడ్నీ ఫెయిల్యూర్ పేషంట్స్ ఉన్నారు. వీరంతా డయాలసిస్ చేయించుకుంటున్నారు. కిడ్నీ ఫెయిల్యూర్‌కు ప్రధాన కారణాలు రక్తపోటు, మధుమేహం. నియంత్రణలో లేని ఈ రెండు దీర్ఘకాలిక జబ్బుల కారణంగా మూత్రపిండాలు దెబ్బతిని వాటి పనితీరు మందగిస్తుంది. జబ్బు ముదిరి బాగా క్షీణించేదాకా కూడా కొందరిలో బయటపడదు. చివరిదశలో బయటపడినా.. అప్పటికే పరిస్థితి చేయిదాటిపోయి ఉంటుందని, కొన్నిసార్లు జన్యుపరమైన కారణాలవల్ల కూడా మూత్రపిండాల వైఫల్యం సంభవిస్తుందని నెఫ్రాలజిస్టులు చెబుతున్నారు. ఈ సమస్యను మొదటి దశలోనే గుర్తిస్తే సమస్య ముదరకుండా కాపాడుకోవచ్చని వారు పేర్కొంటున్నారు. మూత్రపిండాలకు సంబంధించిన అనారోగ్య సమస్య తలెత్తితే కాళ్లు, చేతులు వాస్తాయని.. మూత్రంలో రక్తం రావడం, ప్రొటీన్ పోవడం వంటి సమస్యలు కూడా ఉంటాయని.. లక్షణాలు, పరీక్షల ద్వారా రోగ నిర్ధారణ చేసి, ముందే మందులిస్తారని వైద్యులు వివరించారు. మన రాష్ట్రంలో కిడ్నీ ఫెయిల్యూర్ సమస్యతో బాధపడుతున్నవారిలో 30–50 ఏళ్ల వయసువారు 40 శాతం ఉంటున్నట్లు నెఫ్రాలజిస్టులు చెబుతున్నారు. పనిచేసే వయసులో ఉన్న వారు కిడ్నీ జబ్బుల బారినపడటం వల్ల సమాజంలో ఉత్పాదకత దెబ్బతింటోందని, దాంతో వ్యవస్థలపై భారం పడుతోందని వైద్యనిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తులు వారే కావడంతో.. ఆయా కుటుంబాలు ఫ్యామిలీలపై భారం పడుతోందంటున్నారు. మూత్ర పిండాల వైఫల్య కేసుల్లో రక్తశుద్ధికి చాలా ప్రాధాన్యం ఉంది. అందుకే ప్రభుత్వం డయాలసిస్ కేంద్రాల సంఖ్యను పెంచుతూ వస్తోంది. ఏటా డయాలసిస్ కోసం రూ.100 కోట్లు ఖర్చు చేస్తోంది. రాష్ట్రం ఏర్పడినప్పటికి నుంచి నేటి వరకు మొత్తం రూ.700 కోట్లు ఖర్చు పెట్టింది. 2014లో రాష్ట్రం ఏర్పడే నాటికి సర్కారీ రక్తశుద్ధి కేంద్రాలు కేవలం 3 మాత్రమే ఉండేవి. ఆ సంఖ్యను ప్రస్తుతం 68కి పెంచినా.. అవి కూడా చాలట్లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సర్కారీ డయాలసిస్ కేంద్రాల సంఖ్యను 102కు పెంచాలని వైద్య శాఖ తాజాగా నిర్ణయించింది. ప్రతి నియోజకవర్గానికీ ఒక డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే ఆలోచనా ఉంది. అలాగే ప్రస్తుతం 73 ప్రైవేటు ఆస్పత్రుల్లోనూ ఆరోగ్యశ్రీ కింద డయాలసిస్ సేవలందుతున్నాయి. రెండింటా కలిపి రోజూ 12 వేలమందికి రక్తశుద్ధి చేస్తున్నారు. అయినప్పటికీ కిడ్నీ ఫెయిల్యూర్ రోగులకు డయాలసిస్ పడకలు దొరకడం లేదు. ఉన్న రోగులు చనిపోతే తప్ప.. కొత్త రోగులకు బెడ్స్ దొరకని దుస్థితి కొన్నిచోట్ల నెలకొంది. కాగా.. కిడ్నీ ఫెయిల్యూర్ రోగులకు ప్రభుత్వం ఉచిత బస్‌పాస్, భోజన సదుపాయం కూడా కల్పిస్తోంది. ఆసరా పథకం కింద పెన్షన్ కూడా ఇస్తున్నారు.

# నమ్మించి.. నట్టేట ముంచి..!



నల్గొండ :నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాసం కింద 60 ఏళ్ల కిందట ఇచ్చిన భూములవి. దట్టమైన అడవి, సుదూర ప్రాంతం కావడంతో సుమారు 70 శాతం మంది నిర్వాసితులు ఈ భూముల్లోకి రాలేదు. దీంతో స్థానికంగా ఉన్న కొందరు వీటిని ఆక్రమించి సామాన్యులకు కట్టబెట్టారు. ఇదంతా మఠంపల్లి మండలం పెదవీడు రెవెన్యూ పరిధిలోని సర్వే సంఖ్య 540లో ఉన్న భూముల పరిస్థితి. గతంలో గుర్రంబోడు వివాదం సైతం ఇదే సర్వే నెంబరులోని ఉన్న భూములపైనే జరగడం గమనార్హం. 540లో మొత్తం 6,239 ఎకరాల భూమి ఉంది. ఇందులో 2,411.27 ఎకరాలు అటవీ భూమి కాగా. .1,951 ఎకరాలు ప్రభుత్వ భూమి. మిగిలిన 1,876.01 ఎకరాలను గతంలోనే 328 కుటుంబాలకు 1960లో సాగర్ నిర్వాసితులుగా గుర్తిస్తూ అప్పటి ప్రభుత్వం డీ – ఫాం పట్టాలిచ్చింది. అయితే ఇందులో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు స్థానిక నేతల మద్దతుతో ఆక్రమించి వెంచర్లుగా విభజించి సామాన్యులకు అమ్మేశారు. తమకు పట్టాలున్నాయని చెబుతూ గుంటల వారీగా అమ్మకాలు జరిపారు. గుంటకు రూ.60 వేల నుంచి రూ.80 వేల వరకు వెచ్చించి..అక్కడే ఉన్న సామాన్యులు ఇళ్లు కట్టుకుందామని కొనుగోలు చేసి ప్లాట్ల వారీగా ప్రహరీలు సైతం నిర్మించారు. కొన్ని రోజుల తర్వాత ఆ స్థలం ప్రభుత్వ భూమి అని తేల్చిన రెవెన్యూ అధికారులు ప్రహరీలు కూల్చి స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీంతో రూ.లక్షలు పోసి కొన్న స్థలాలు తీరా ప్రభుత్వానివని తేలడంతో స్థలాలు కొన్న బాధితులు లబోదిబోమంటున్నారు. మరోవైపు తమకు స్థలాలు అమ్మినవారిని నిలదీస్తే తమకు స్వాతంత్ర్య సమర యోధుల కోటాలో ఈ భూములు వచ్చాయని చెబుతూ తప్పించుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు ఏడెకరాల్లో ప్రస్తుతం వివాదం నడుస్తుండగా..మరికొంత భూమి సైతం తప్పుడు రికార్డులతో కొంత మంది 'పెద్దల' చేతులో ఉన్నాయని రెవెన్యూ వర్గాలు భావిస్తున్నాయి. వీటి విలువ సుమారు రూ.20 కోట్ల వరకు ఉంటుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఒవెన్యూ అధికారులను సమగ్ర విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశిస్తాం. బాధితులకు న్యాయం చేస్తాం.

# హెచ్3ఎన్2పై సర్కారు అప్రమత్తం

హైదరాబాద్, : హెచ్3ఎన్2 ఇన్‌ఫ్లూయెంజా వైరస్‌పై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆ వేరియంట్ కేసులు మన రాష్ట్రంలో ఒక్కటీ రాకపోయినప్పటికీ వివిధ రాష్ట్రాల్లో హెచ్1ఎన్1 ఇన్‌ఫ్లూయెంజా కేసులు పెరుగుతున్నాయి. అత్యధిక కేసులు తమిళనాడులో నమోదయ్యాయి. మరోవైపు, హెచ్3ఎన్2... కరోనాలా వ్యాపిస్తుందన్న హెచ్చరికలతో కేసులు వస్తే తీసుకోవాల్సిన చర్యలపై వైద్య శాఖ దృష్టి పెట్టింది. అందుకు సన్నద్ధతపై మంత్రి హరీశ్‌రావు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్‌లోని పెద్దాస్పత్రులకు ఇన్‌ఫ్లూయెంజా లక్షణాలతో బాధపడుతున్నవారు ఎక్కువగా వస్తున్నారు. ముఖ్యంగా జ్వరం, దగ్గు, ఒంటి నొప్పులతో వచ్చే వారి సంఖ్య పెరుగుతోందని ఆస్పత్రుల సూపరింటెండెంట్లు చెబుతున్నారు. అయితే ఇన్‌పేషెంట్ల సంఖ్య పెద్దగా పెరగకపోవడం ఊరటనిచ్చే అంశమని అంటున్నారు. జ్వరపీడితులకు వచ్చింది హెచ్3ఎన్2నో కాదో తెలియాలంటే కచ్చితంగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయాలని వైద్య నిపుణులు చెబుతున్నారు

కేంద్రంగా ఏర్పాటు చేశారు. ఇన్‌ఫ్లూయెంజా నమూనాలను గాంధీ ఆస్పత్రితో పాటు నారాయణగూడ ఐపీఎం కేంద్రానికి పంపాలని వైద్య శాఖ ఆదేశించిది. ఇన్‌ఫ్లూయెంజా లక్షణాలున్న వారు సమీప ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లాలని హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు.

# చలానా మేళతో.. కోట్లకు కోట్లు పొంగి పొర్లుతోన్న ఖజానా

హైదరాబాద్ : కొండలా పేరుకు పోయిన ట్రాఫిక్ చలానాల్ని క్లియర్ చేసేందుకు మెసేజ్ ల మీద మేసేజ్ లు పంపినా స్పందించని తెలంగాణ ప్రజలు.. ఇప్పుడు మాత్రం ఒకే ఒక్క ప్రకటనతో.. ఉరుకులుపరుగులు తీస్తున్నట్లుగా తమకున్న పెండింగ్ చలానాల్ని పూర్తి చేస్తున్న వైనం చూస్తే.. ఆశ్చర్యంతో అవాక్కు అవ్వాల్సిందే. ట్రాఫిక్ ఉల్లంఘనలకు ఎడాపెడా విధించే చలానాల్ని విధించటం ఒక ఉద్యమంగా ట్రాఫిక్ పోలీసులు వేసేవారు. నెలావారీ టార్గెట్లు విధించి మరీ వేసిన చలానాలు మొత్తంగా కోట్లాది చలానాలుగా పేరకుపోయాయే కానీ.. వాటికి విధించిన ఫైన్లు మాత్రం వసూలు కాని పరిస్థితి. ఇలాంటి వేళ.. కోట్లాది చలానాలను క్లియర్ చేయటంతో పాటు.. కేసుల్ని ఒక కొలిక్కి తీసుకురావటం.. ఖజానాకు భారీగా ఆదాయాన్ని సమకూర్చేందుకు వీలుగా తెలంగాణ రాష్ట్ర పోలీసులు వినూత్న పథకాన్ని తెర మీదకు తీసుకొచ్చారు. ట్రాఫిక్ చలానాల్ని క్లియర్ చేసేందుకు వీలుగా.. డిస్కౌంట్ మేళాను షురూ చేశారు. ఇందులో భాగంగా టూ వీలర్ మీద ఉన్న చలానా మొత్తంలో కేవలం 25 శాతం చెల్లిస్తే చాలు.. మిగిలిన 75 శాతం రాయితీగా ఇవ్వనున్నట్లుగా ప్రకటించారు. దీనికి సంబంధించిన సాఫ్ట్ వేర్ ను సిద్ధం చేసి.. ఈ నెల ఒకటి నుంచి ఈ మేళాను షురూ చేశారు. ఈ మేళాకు ఆశించిన దాని కంటే ఎక్కువ స్పందన



లభిస్తోంది. తొలి మూడు రోజుల్లో ఏకంగా 40 లక్షల చలానాలు క్లియర్ అయ్యాయి. ఇందుకుగాను తెలంగాణ రాష్ట్ర ఖజానాకు ఏకంగా రూ.40 కోట్ల ఆదాయం జమ కావటం గమనార్హం. పెండింగ్ లో ఉన్న చలానాలకు కేవలం నెల రోజుల కాల పరిమితితో డిస్కౌంట్ మేళాను నిర్వహించటం.. ఇందుకు మార్చి 31 చివరి తేదీగా నిర్ణయించటంతో.. చలానాల్ని చెల్లించేందుకు ఆన్ లైన్ లో క్యూ కడుతున్నారు. ఈ డిస్కౌంట్ మేళా షురూ అయిన మొదటి రోజున శివరాత్రి పర్వదినం అయినప్పటికీ ఏకంగా రూ.9 కోట్ల మేర ఆదాయం ఖజానాకు వచ్చింది చేరింది. రెండో రోజున దాదాపు రూ.15కోట్ల మేర ఆదాయం వచ్చింది. ముచ్చటగా మూడో రోజున.. రూ.16 కోట్ల ఆదాయం వచ్చినట్లుగా తెలుస్తోంది. అంటే.. కేవలం మూడు రోజుల వ్యవధిలో పెండింగ్ చలానాలు క్లియర్ చేసుకున్న వాహనదారుల పుణ్యమా అని..తెలంగాణ రాష్ట్ర బొక్కసంలో రూ.40 కోట్లు జమ కావటం విశేషం. మరో 28 రోజుల పాటు చలానాలు చెల్లించేందుకు అవకాశం ఉన్నప్పటికీ.. వీలైనంత త్వరగా తమకున్న పెండింగ్ చలానాలు క్లియర్ చేయటం మీద వాహనదారులు ప్రత్యేక ఆసక్తిని ప్రదర్శించటం గమనార్హం.కరోనా నేపథ్యంలో పెండింగ్ చలానాల క్లియరెన్సు నిర్ణయాన్ని తీసుకున్నట్లు చెబుతున్నారు. ఈ చలానా మేళాకు ఒక సెకనులో గరిష్ఠంగా 45 వేల హిట్లు వచ్చాయని.. నిమిషానికి 700 చలానాలు చెల్లింపులు జరిగినట్లుగా పోలీసులు చెబుతున్నారు. భారీగా పెరిగిన రద్దీని తట్టుకునేలా వెబ్ సైట్ సర్వర్ సామర్థ్యాన్ని పెంచామని.. నిమిషానికి వెయ్యి చలానాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి యథావిధిగా పాత పద్ధతిలోనే జరిమానాలు విధిస్తామని.. ఈసారి చలానాలు చెల్లించకుంటే రాయితీ కల్పిస్తారన్న ఆలోచన వద్దని.. ఈసారి ఉల్లంఘనులపై చట్టప్రకారం చర్యలు ఖాయమని తెలంగాణ పోలీసులు స్పష్టం చేస్తున్నారు. తాజాగా వసూలు అవుతున్న వసూళ్ల తీరు చూస్తే.. రికార్డు స్థాయిలో ఆదాయం ఖజానాకు చేరే అవకాశం ఉందన్న మాట వినిపిస్తోంది.

# బాల్య వివాహం చట్టరీత్యా నేరం
# ఎస్ఐ సాంబమూర్తి

రామడుగు: రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సర్పంచ్ చిలుముల రజిత ప్రభాకర్ ఆధ్వర్యంలో బాల్య వివాహం నిర్మూలన, అక్షరాస్యత పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామడుగు ఎస్ఐ సాంబమూర్తి హాజరై అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్,జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్ఐ సాంబమూర్తి మాట్లాడుతూ ఆడ పిల్లలకి చిన్న వయసులోనే వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం అన్నారు.చిన్న వయసులోనే తల్లి కావడంతో పుట్టబోయే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఎదగరని పేర్కొన్నారు. పెళ్లీడు వచ్చేవరకు ఆడపిల్లలను చదివించాలి అన్నారు. అనంతరం టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కలిగేటి లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అప్పుడే పుట్టిన ఆడ శిశువు నుంచి పెళ్లీడు వచ్చి పెళ్లి చేసే అంత వరకూ అనేక రకాలుగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. అనంతరం గ్రామీణ బ్యాంక్ నోడల్ అధికారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నేడు దేశం డిజిటల్ ఇండియా గా మారిందన్నారు. సి ఎఫ్ ఐ కోఆర్డినేటర్ అనిల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ కోటేషనీ ఉప సర్పంచ్ ముచ్చింతల నరేందర్ రెడ్డి, విలేజ్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ చిలుముల ప్రభాకర్, ఎంపీటీసీ కనకయ్య వార్డు సభ్యులు, కార్యదర్శి త్రిదండి శ్రీనివాస్, వివో సుజాత,కృష్ణవేణి, అంగన్వాడి టీచర్ సరోజన,మోహన, ఏఎన్ఎం బండారి తార, ఆశ వర్కర్ మంగా, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ వివాదంలో మంచు ఫ్యామిలీ

తిరుపతి, : మంచు మోహన్ బాబు ఫ్యామిలీ భూ వివాదంలో చిక్కుకుంది. ఆయన తన సొంత మండలం చిత్తూరు జిల్లా చంద్రగిరిలో ప్రభుత్వానికి చెందిన భూముల్ని తమపై రాయించుకున్నారని ఆన్ లైన్ చేయించుకున్నారని తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి. మోహన్ బాబు పేరుపై రెండున్నర ఎకరాలు, ఆయన పెద్ద కుమారుడు విష్ణుపై దాదాపుగా మరో రెండెకరాల స్థలం ప్రభుత్వం ఇచ్చినట్లుగా ఆన్ లైన్లో నమోదయింది. ఈ వివరాలు ఈ సేవ నుంచి బయటకు వచ్చాయి. ఇందులో ఆయనకు ప్రభుత్వం డి పట్టా ద్వారా ఇచ్చిందని తెలుపుతూ ఉంది. 2015లో ఇలా కేటాయించినట్లుగా రికార్డులలో ఉంది. డీ పట్టాలంటే ప్రభుత్వం పేదలకు ఇళ్లు నిర్మించుకోమని.. లేదా పొలం సాగు చేసుకోమని ఇచ్చే పట్టారు. సాధారణంగా బడుగు, బలహీనవర్గాలకు ఆదాయ వనరులు లేని వారికి ఇస్తారు. వీటిని అసైన్డ్ ల్యాండ్స్ అని కూడా అనొచ్చు. ఈ భూముల్ని మోహన్ బాబు ఫ్యామిలీకి ఎలా ఇచ్చారు ? ఏ ప్రాతిపదికన ఇచ్చారు ? అన్నదానిపై స్పష్టత లేదు. ప్రభుత్వం ఏమైనా ఉత్తర్వులు ఇచ్చిందా లేకపోతే సొంతంగా అధికారులతో లాబీయింగ్ చేసుకుని ఆ భూమిని మోహన్ బాబు ఫ్యామిలీ సొంతం చేసుకుందా అన్నది తేలాల్సి ఉంది. మోహన్ బాబు కుటుంబం ఈ ఆరోపణలపై ఇంత వరకూ స్పందించలేదు. కానీ ఇది తీవ్రమైన విషయంగా మారే అవకాశం ఉంది.

ఆ భూమి మోహన్ బాబు, ఆయన కుమారుడిపై మారడం అనేది ఎవరి పని అనేది తేలేది క్రిమినల్ కేసులు పెట్టే అవకాశం ఉంది. ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు ఇచ్చి ఉంటే మరింత రాజకీయ వివాదం అవుతుంది. ప్రభుత్వానికి తెలియకుండా అధికారులతో కుమ్మక్కయి ఆ భూమికి పత్రాలు సృష్టించుకుని ఉంటే మాత్రం మోహన్ బాబు ఫ్యామిలీ తీవ్ర ఇక్కట్లలో పడినట్లే అనుకోవాలి. అయితే ఎవరూ చేయకుండా ఈ భూముల పేర్లు మోహన్ బాబు ఆయన కుటుంబసభ్యుల పేర్లపైకి మారే అవకాశమే లేదు. ఇది ప్రభుత్వ భూములు కాబట్టి ఈ విషయాన్ని ఇవాళ కాకపోతే రేపైనా ప్రభుత్వాలు విచారణ జరిపించి నిజాలు నిగ్గు తేల్చాల్సి ఉంటుంది. దీనిపై మోహన్ బాబు ఫ్యామిలీ స్పందించి వివరణ ఇస్తే అనవసర ప్రచారాలకు తెరపడే అవకాశం ఉంది.

# వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు ఇక స్వస్తి

**ఉద్యోగులకు ఆఫీసలు నుంచి మెయిళ్లు**
**గూగుల్ కూడా తన ఉద్యోగులకు సందేశాలు**
**ఏప్రిల్ నాలుగు నుంచి ఇక హాజరు తప్పనిసరి**



న్యూఢిల్లీ: కరోనా వ్యాప్తి నివారణ చర్యలో భాగంగా అనేక సంస్థలు.. తమ ఉద్యోగులకు విధులను ఇంటినుంచి నిర్వహించే అవకాశం కల్పించింది. అయితే గత కొన్ని రోజులుగా కరోనా వైరస్ వ్యాప్తి నెమ్మదించింది. అంతేకాదు.. వ్యాక్సినేషన్ కార్యక్రమం కూడా దాదాపు పూర్తి అయింది. దీంతో చాలా సంస్థలు మళ్ళీ తమ ఉద్యోగులను తిరిగి ఆఫీసుకు రావాలని ఆదేశిస్తున్నాయి. తాజాగా సెర్చింజన్ దిగ్గజ సంస్థ గూగుల్ కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికాకు చెందిన తమ ఉద్యోగులను ఏప్రిల్ 4 నుంచి ఆఫీసులకు రావాలిందిగా కోరింది. వాలంటరీ వర్క్ ఫ్రం హోం ఆప్షన్‌కు దిగ్గజ సెర్చింజన్ సంస్థ స్వస్తి పలికింది. ఈ మేరకు తమ సంస్థకు చెందిన ఉద్యోగులకు మెయిల్స్ పంపిస్తున్నారు.. ఇదే విషయంపై గూగుల్ వైఎస్ ప్రెసిడెంట్ జాన్ కేసీ స్పందిస్తూ.. బే ఏరియా సహా పలు అమెరికన్ లోని అనేక ప్రాంతాల ఉద్యోగులను ఏప్రిల్ 4 నుంచి ఆఫీసుకు రమ్మనమని చెప్పినట్లు పేర్కొన్నారు. అంతేకాదు గతరెండు సంవత్సరాలుగా తమ ఉద్యోగుల్లో ఎక్కువమంది ఇంటినుంచి విధులను నిర్వర్తిస్తున్నారని.. అయితే కరోనా క్రమంగా తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో బే ఏరియా సహా పలు లొకేషన్స్‌లో తమ ఎంప్లాయిస్ ను హైబ్రిడ్ వర్క్ వీక్ పద్ధతిలోఆఫీసులకు రప్పిస్తామని చెప్పారు. అయితే ఆఫీసుకు వచ్చే ఉద్యోగులకు కొన్ని సూచనలు కూడా చేశారు. విధులకు వచ్చే ఉద్యోగులు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని.. వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా కరోనా నిబంధనలు పాటించాలని డేవిడ్ రాడ్‌క్లిఫ్ ఉద్యోగులకు పంపిన మెయిల్ లో స్పష్టం చేశారు. అంతేకాదు తమ సంస్థలోని ఫిట్‌నెస్ సెంటర్లు, షటిల్ సర్వీసులు, పాంట్రీలు వంటి ప్రదేశాలను కూడా తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. అయితే ప్రస్తుతం అమెరికాకు చెందిన గూగుల్ ఉద్యోగులకు మాత్రమే వర్క్ ఫ్రమ్ హోమ్ నిబంధనలు క్యాన్సిల్ చేస్తున్నామని.. చెప్పారు.

# ఆరుతడి పంటలతో అధిక దిగుబడులు



సోన్,: ఆ ఊళ్లలోకి వెళ్తే చాలు.. పచ్చని పైర్లు మనసును దోచేస్తాయి. కాలమేదైనా రకరకాల పంటలతో కళకళలాడుతూ ఆహ్లాదాన్ని పంచుతాయి. నిర్మల్ జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉండే న్యూవెల్మల్, బొప్పారం గ్రామాల రైతులు సాగులో తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఏడాదికి మూడు పంటలు పండిస్తూ, అధికంగా లాభాలు ఆర్జిస్తున్నారు. ముఖ్యంగా అరుతడి పంటలైన సోయా, నువ్వులు, వేరుశనగ, మక్క తదితరాలపై దృష్టిపెట్టి, మంచి దిగుబడి సాధిస్తున్నారు. రెండు దశాబ్దాలుగా మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలే వేస్తూ ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల కరెంట్, సాగునీరు, ఇతర పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. నిర్మల్ జిల్లా కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న న్యూవెల్మల్, బొప్పారం జంట గ్రామాలుగా పిలువబడుతుంటాయి. ఈ రెండు గ్రామాల్లో రైతులు తమకున్న సాగునీటి వనరులను సద్వినియోగించుకొని ఏడాదిలో మూడు పంటలు పండిస్తున్నారు. తద్వారా ఆర్థిక పరిపుష్టిని సాధిస్తున్నారు. 20 ఏళ్లుగా మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేస్తూ అధిక ఆదాయం పొందుతున్నారు. శ్రీరాంసాగర్‌లో ముంపునకు గురైన ఈ జంట గ్రామాలు 30 ఏళ్ల కింద పునరావాసం కింద ఏర్పడ్డాయి. రోడ్డుకు అటు, ఇటు ఈ గ్రామాలు ఉండడంతో వెల్మల్ బొప్పారం గ్రామాలుగా ప్రజలు పిలుస్తారు. శ్రీరాంసాగర్ సరస్వతీ కెనాల్ ఈ గ్రామం ద్వారా వెళ్తుండడంతో రైతులు కాలువ నీటిని ఉపయోగించు కొని పంటలు పండిస్తున్నారు. మరికొందరు బోర్లు వేసుకొని సాగు చేస్తున్నారు. గతంలో రెండు పంటలనే పండించగా, ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల కరెంట్‌ను సద్వినియోగం చేసుకుంటూ ఏడాదికి మూడు పంటలు వేస్తున్నారు. న్యూవెల్మల్, బొప్పారం గ్రామాల్లో 1800 ఎకరాల్లో పంటలు పండిస్తారు. మొత్తంగా 900 మంది రైతులు ఉన్నారు. చాలా మంది రైతులకు వ్యవసాయ భూమి తక్కువ విస్తీర్ణంలో ఉంటుంది. ఈ ప్రాంతంలో ఎర్రరేగడి నేలలు కావడంతో, భూమి సారాన్ని బట్టి పంటలను ఎంచుకుంటున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో జూన్ నెలలో సోయా, మొక్కజొన్న పంటలను వేస్తారు. ఈ పంటలు సెప్టెంబర్‌లో చేతికి వస్తాయి. పచ్చి మక్క కంకులను స్థానికంగా విక్రయించుకొని ఆదాయం పొందుతారు. సోయా పంటను కూడా సెప్టెంబర్‌లో విక్రయించడంతో అక్టోబర్‌లో రెండు పంటలకు సిద్ధమవుతారు. అక్టోబరులో మార్కెట్లో ఆయిల్‌కు భలే డిమాండ్ ఉండడంతో వేరుశనగను వేస్తారు. దీని పంట కాలం 120 రోజులు కావడంతో ఫిబ్రవరి లోపు చేతికొస్తుంది. ప్రస్తుతం మార్కెట్లో పచ్చి పల్లికి భలే డిమాండ్ ఉంది. దీంతో రైతులు పచ్చి పల్లిని తీసి సంచుల్లో నింపి స్థానికంగా అమ్ముకోవడమే కాకుండా నిజామాబాద్, నాగ్‌పూర్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు కూడా ఇక్కడి నుంచే తరలిస్తారు. ప్రస్తుతం క్వింటాలుకు రూ. 7వేల వరకు ధర పలుకుతోంది. గతంలో పచ్చి పల్లి కాకుండా పల్లి తీసి ఆరబెట్టి మార్కెట్‌కు తరలిస్తే మార్కెట్లో రూ. 8-10వేల వరకు ధర పలికేది. వేరుశనగ ఎండబెట్టడంతో తూకంలో బరువు తక్కువగా ఉండడం వల్ల రైతులకు మార్కెట్లో లభిస్తున్న ధర గిట్టుబాటు అయ్యేది కాదు. దీంతో రైతులు పచ్చి వేరుశనగనే విక్రయించి ఆదాయం పొందుతున్నారు. దీనికితోడు వేరుశనగ గ్రాసానికి స్థానికంగా డిమాండ్ ఉంది. పశువులకు ఇది మేత కోసం ఉపయోగపడడంతో చుట్టుపక్కల గ్రామాల రైతులు పల్లికాడ్‌ను (గ్రాసం) ట్రాక్టర్, ఎడ్లబండ్ల ధరతో విక్రయిస్తారు.

# మరుగుదొడ్ల నిర్వహణ.. వివాదం

గుంటూరు, : గుంటూరులో మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహించే ప్రజా మరుగుదొడ్ల వద్ద రుసుం వసూలుకు వార్డు సచివాలయాల అడ్మిన్ కార్యదర్శులను నియమిస్తూ మున్సిపల్ అదనపు కమిషనర్ నిరంజన్‌రెడ్డి జారీ చేసిన సర్కులర్ ఉద్యోగ వర్గాల్లో కలకలం రేపింది. గుంటూరులోని ఐదుచోట్ల ఉన్న మరుగుదొడ్ల నిర్వహణకు గతంలో ఉన్న కాంట్రాక్టు సంస్థ గడువు తీరడంతో మళ్లీ టెండర్లు పిలిచేందుకు న్యాయపరమైన చిక్కులు ఉండడం వల్ల నేరుగా సచివాలయాల ఉద్యోగులను మూడు సిఫ్టులుగా ఇక్కడ పనిచేయాలని అదనపు కమిషనర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఫిబ్రవరి 28 నుంచి తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకూ ఈ విధులు నిర్వహించాలని ఆదేశించారు. రుసుం వసూలుపై పర్యవేక్షణ బాధ్యతలను మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు కేటాయించారు. గుంటూరులోని గాంధీ పార్కు, బండ్ల బజారు, కృష్ణాపిక్చర్ ప్యాలెస్, ఎన్‌టిఆర్ బస్టాండ్, కొల్లి శారదా మార్కెట్ తదితర ప్రదేశాల్లో ఉన్న మరుగుదొడ్లకు ఒక్కో చోట ముగ్గురు వార్డు కార్యదర్శులను నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. వీరి విధులను పర్యవేక్షించేందుకుఆయా ప్రాంతాల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లను పర్యవేక్షకులుగా నియమించారు. అంతేగాక ఒక్కో వార్డు కార్యదర్శి ఎంత రుసుము వసూలు చేయాలో లక్ష్యం కూడా నిర్దేశించారు. గాంధీ పార్కు వద్ద రోజుకు రూ.ఐదు వేలు, బండ్ల బజారులో రోజుకురూ.300, కృష్ణాపిక్చర్ ప్యాలెస్ వద్ద రోజుకురూ.400, ఎన్‌టిఆర్ బస్టాండ్ వద్ద రోజుకురూ.1,000, కొల్లి శారదామార్కెట్ వద్ద రూ.2000 వసూలు చేయాలని నిర్దేశించారు. ఈ ఉత్తర్వులపై సచివాలయ ఉద్యోగులు భగ్గుముంటున్నారు. ఈ అంశం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో మంగళవారం సాయంత్రం అదనపు కమిషనర్ నిరంజన్ రెడ్డి వివరణ ఇచ్చారు. రుసుము వసూలు బాధ్యత పారిశుధ్య కార్మికులదని, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శి పర్యవేక్షణ చేయాలని సూచించామని పేర్కొన్నారు. దీనిపై మళ్లీ మరో సర్క్యులర్ ఇస్తామని తెలిపారు. ఉన్నత చదువులు చదివి పరీక్షలు రాసి ఉద్యోగాలు పొందిన వారిని ప్రభుత్వం ఇలాగేనా చూసేది అని సచివాలయాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకమ్మరావు ప్రశ్నించారు. అధికారులు సచివాలయ ఉద్యోగులను చాలా చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# రష్యా శాటిలైట్ పై భారత్ పతాకం

న్యూఢిల్లీ, : ఉక్రెయిన్ పై రష్యా దాడి తర్వాత అంతరిక్ష పరిశ్రమ కూడా గందరగోళంలో పడింది. రష్యా శాటిలైట్ లాంచింగ్ రాకెట్ నుంచి కొన్ని దేశాల జెండాలను తొలగించింది. ఈ మొత్తం విషయానికి సంబంధించిన వీడియోను రష్యన్ స్పేస్ ఏజెన్సీఅధిపతి డిమిత్రి రోగోజిన్ షేర్ చేశారు. ఈ వీడియోను పంచుకుంటూ, “బైకోనూర్‌లోని మా బృందం కొన్ని దేశాల జెండాలు లేకుండా మా రాకెట్ మెరుగ్గా ఉంటుందని నిర్ణయించుకుంది” అని రాశారు. రాకెట్‌పై భారత జెండాను అమర్చగా, అమెరికా, జపాన్, యూకే దేశాల జెండాలను తొలగిస్తున్నట్లు వీడియోలో కనిపించింది. ఈ జెండాలు కజకిస్తాన్‌లోని బైకోనూర్‌లోని రష్యన్ లాంచ్ ప్యాడ్ నుండి రష్యన్ స్పేస్ రాకెట్ నుంచి తొలగించారు.రోస్కోస్మోస్ అతిపెద్ద రష్యన్ అంతరిక్ష సంస్థ. భారతదేశానికి చెందిన ఇస్రో తన రాకెట్‌తో ప్రపంచం నలుమూలల నుండి ఉపగ్రహాలను ప్రయోగించినట్లే, రోస్కోస్మోస్ కూడా చేస్తుంది. రోస్కోస్మోస్ తన రాకెట్ నుండి మార్చి 4న మూడు డజన్ల ఇంటర్నెట్ ఉపగ్రహాలను ప్రయోగించనుంది. కానీ ఇప్పుడు రష్యా ఏజెన్సీ ఇందుకు నిరాకరించింది. శుక్రవారం మార్చి 4 ప్రణాళిక ప్రకారం మూడు డజన్ల వన్‌వెబ్ ఇంటర్నెట్ ఉపగ్రహాలను ప్రయోగించబోమని తెలిపింది. ప్రత్యేకించి కంపెనీ కొత్త డిమాండ్లను తీర్చే వరకు ఈ నిషేధం ఉంటుందని రష్యన్ అంతరిక్ష సంస్థ పేర్కొంది. ఇంటర్నెట్ అనేది బ్రిటీష్ ప్రభుత్వానికి పాక్షికంగా స్వంతమైన కమ్యూనికేషన్ ఉపగ్రహ సంస్థ. వన్‌వెబ్ శుక్రవారం రష్యా సోయుజ్ రాకెట్‌లో 36 ఉపగ్రహాలను ప్రయోగించాలని భావించింది. కానీ లాంచ్ జరగదని రోస్కోస్మోస్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ఉపగ్రహాలను రాకెట్ ప్రయోగిస్తున్న వీడియో ఇది. ఇందులో కొన్ని దేశాల జెండాలను తొలగిస్తున్నట్లు చూపిస్తున్నారు. వాస్తవానికి, ఉక్రెయిన్ దాడికి అమెరికా దాని మిత్రదేశాలు రష్యా ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా చేసుకున్నందున రష్యా కూడా ఈ దేశాలపై కోపంగా ఉంది. రష్యా విమానాలకు అమెరికా తన గగనతలాన్ని మూసివేసింది. అమెరికా అధ్యక్షులు జో బిడెన్ ఉక్రెయిన్‌కు బిలియన్ డాలర్లు ప్రకటించారు. రష్యాలో, ఒక వైపు ఉక్రెయిన్ దాడికి వ్యతిరేకంగా నిరసన, మరోవైపు బ్యాంకు శాఖల వెలుపల పొడవైన లైన్లు ఉన్నాయి. అమెరికాతో పాటు యూరోపియన్ యూనియన్ కూడా పుతిన్‌పై ఆర్థిక ఆంక్షలు విధించింది. బీమా విషయంలో బ్రిటన్ తన నిబంధనలను కఠినతరం చేసింది. రష్యా అంతరిక్ష పరిశ్రమలోని కంపెనీలకు బ్రిటన్‌లో బీమా ఉండదని బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ అన్నారు

# కొత్త నిబంధనాలతో ఉపాధి హామీ



శ్రీకాకుళం, : పాధి హామీలో కొత్త నిబంధనలు కూలీలకు తలనొప్పిగా మారాయి. గ్రూపుల ఏర్పాటులో జాప్యం కారణంగా పూర్తిస్థాయిలో పనులు కల్పిస్తారో, లేదో అన్న సందేహం తలెత్తుతోంది. ఉపాధి నిధుల వినియోగంలో రాష్ట్ర ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలను అమల్లోకి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసు (టిసిఎస్) సాఫ్ట్‌వేర్ స్థానంలో నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ సాఫ్ట్‌వేర్ కేంద్రంగా అమల్లోకి తెచ్చింది. దీంతోపాటు మరికొన్ని నిబంధనలు తీసుకొచ్చింది. దాని ప్రకారం పనులు కల్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో 38 మండలాల పరిధిలో 1096 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో 6.24 లక్షల జాబ్‌కార్డులు ఉన్నాయి. 44,400 గ్రూపుల ద్వారా 1.92 కోట్ల మందికి ఉపాధి కల్పించే వారు. ఈ ఏడాది 2.48 కోట్ల మందికి పని కల్పించాలని లక్ష్యంగా నిర్దేశించారు. గతంలో సుమారు 20 మంది సభ్యులు ఒక్కో గ్రూపులో ఉండేవారు. వారికి ఒక మేట్ ఉండగా, గ్రూపు సభ్యులతో కలిసి పనులు చేసేవారు. నూతన నిబంధనల ప్రకారం పాత గ్రూపులను రద్దు చేసి కొత్తవి ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ గ్రూపులకు మహిళలను మేట్లుగా నియమిస్తారు. గ్రూపు సభ్యులతో కలిసి మేట్‌లు ఎటువంటి పనులు చేయకుండా గ్రూపు సభ్యుల హాజరు తదితర అంశాలను పర్యవేక్షిస్తూ మొబైల్ ద్వారా మేట్లు అందించాల్సి ఉంటుంది. వీరికి వేతనాన్నీ ఇవ్వనున్నారు.సుమారు 80 నుంచి 120 మంది కూలీలతో ఒక గ్రూపు ఏర్పాటు చేయాల్సి ఉంది. కనీసం ఏడో తరగతి ఉత్తీర్ణత సాధించిన మహిళను ఒక్కో గ్రూపునకు మేట్‌గా నియమించే ప్రక్రియ సాగుతోంది. ఇది పూర్తయిన తర్వాత కూలీలకు పూర్తిస్థాయిలో అధికారికంగా పనులు కల్పించాల్సి ఉంది. అయితే ఇక్కడే అసలు సమస్య ఎదురవుతోంది. గ్రూపుల ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో పూర్తిస్థాయిలో పనులు కల్పించలేని పరిస్థితి నెలకొంది. గత నెల 18వ తేదీ వరకు జిల్లాలో మూడు వేల గ్రూపులు మాత్రమే ఏర్పడ్డాయి. మిగిలిన గ్రూపులు పూర్తి చేసేందుకు క్షేత్రస్థాయిలో కసరత్తు చేస్తున్నారు. ఈ ప్రక్రియ జిల్లాలో వేగవంతం కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మండలాల్లో గ్రూపుల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేసి, పనుల కల్పనపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సి ఉంది. కొత్త నిబంధనల ప్రకారం గ్రూపులు ఏర్పాటు చేస్తున్నామని అధికారులు చెప్తున్నారు. ప్రతిఒక్కరికీ పని కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఉపాధి హామీ అధికారులు చెప్తున్నారు.

# నీటి సమస్య పరిష్కారానికి ప్రణాళిక



ఒంగోలు: తాగునీటి సమస్య ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది. ప్రధానంగా పశ్చిమ ప్రకాశంలోని మండలాల్లో ఇప్పటికే సమస్య తీవ్రంగా ఉంది. ఇక్కడ నీటి వనరులు లేక రక్షిత పథకాలు సైతం అలంకారప్రాయంగా మారాయి. ఈ పరిస్థితుల్లో ఇబ్బందులు లేకుండా ఎలా గట్టెక్కుతామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. కి సంబంధించి ఈ ఏడాది కూడా జిల్లా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఏయే ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఉంది? అక్కడ ట్యాంకర్ల ద్వారా రోజూ ఎన్ని ట్రిప్పులు రవా ణా చేయాల్సి వస్తోంది తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. జూన్ నెలాఖరు వరకు ఆ ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా ఇచ్చేందుకు ప్రభుత్వానికి నివేదించారు. జిల్లా వ్యాప్తంగా 19 మండలాల్లోని 266 గ్రామాలకు రూ.23.18 కోట్ల మేర నిధులు ఖర్చు చేయనున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే పగటి ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఇప్పటికే పలు చోట్ల బోర్లు ఎండిపోయాయి. మరో నెలరోజులు గడిస్తే సమస్య మరింత తీవ్రం కానుంది. పశ్చిమంలోని అధిక శాతం గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా సరఫరా కొనసాగుతోంది. కొన్ని ఆవాస ప్రాంతాల్లోని పథకాలు నిరుపయోగంగా మారాయి. ప్రస్తుతం దర్శి, మార్కాపురం, యర్రగొండపాలెం నియోజకవర్గాల పరిధిలోని 11 మండలాలకు చెందిన 79 గ్రామాల్లో రోజుకు 750 ట్రిప్పుల చొప్పున సరఫరా జరుగుతోంది. సరాసరి ట్రిప్పునకు రూ.400 చొప్పున నిధులు ఖర్చు చేస్తున్నారు. వడగాలుల తీవ్రత పెరిగే కొద్దీ జిల్లా వ్యాప్తంగా వచ్చే నెలాఖరుకల్లా సమస్య మరింత తీవ్రతరం కానున్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ మేరకు గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాల్లోని మండలాలకు కూడా ట్యాంకర్ల ద్వారా అందించేందుకు ప్రతిపాదించారు. జిల్లాలోని తాగునీటి చెరువులను ఈ నెలాఖరులోపు వంద శాతం నింపేలా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారు లు ప్రణాళిక రూపొందించారు. ఇప్పటికే ఎన్నెస్పీ కాలువ కింద తాగునీటి అవసరాల నిమిత్తం నీరు విడుదల చేశారు. పశ్చిమ ప్రాంతాలకు చెందిన చెరువులకు మోటార్ల ద్వారా పంపింగ్ చేస్తున్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం 137 చెరువులు ఉండగా.. అందులో ప్రస్తుతం సగం మేర నీటి నిల్వలు ఉన్నాయి. కృష్ణా పశ్చిమ డెల్టా కింద 5, గుండ్లకమ్మ ప్రాజెక్టు కింద మరో 34 చెరువులు ఉన్నాయి. తూర్పు ప్రకాశంలోని చెరువులను కూడా నింపేందుకు చర్యలు చేపడుతున్నారు. అందుకయ్యే ఖర్చును గ్రామ పంచాయతీ నిధుల నుంచి ఖర్చు చేయనున్నారు. వాటిని పూర్తిగా నింపడం ద్వారా మరో మూడు నెలలపాటు తాగునీటి సమస్యను అధిగమించవచ్చని అధికారులు భావిస్తున్నారు.

# వేదనలో శనగ రైతు-కొనుగోలు చేయని ప్రభుత్వం



ఇబ్రహీంపట్నం గ్రామీణం: ఆరుగాలం శ్రమించినా ఆశించిన దిగుబడి రాని నేపథ్యంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రం కోసం ఎదురుచూస్తున్న శనగ రైతులకు నిరాశే ఎదురవుతోంది. పెట్టిన పెట్టుబడులు రాబట్టుకోవడానికి తప్పనిసరి పరిస్థితులలో ప్రైవేటు వ్యాపారులకు విక్రయించి నష్టపోతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో ఇబ్రహీంపట్నం, కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో ఈ రబీ సీజన్‌లో 8,842 ఎకరాల్లో శనగ వేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులు దిగుబడిపై ప్రభావం చూపాయి. పక్షం రోజుల నుంచి శనగ నూర్పిళ్లు ముమ్మరంగా జరుగుతు న్నా యి. ప్రభుత్వం కొనుగోలు ప్రారంభించక పోవడంతో దళారులు క్వింటా రూ.4500లకు కొనుగోలు చేస్తున్నారు. ఇది ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధర కంటే రూ.800 పైగా తక్కువ. సాగు వ్యయం ఎకరాకు అన్ని ఖర్చులు కలిపి రూ.25 వేల వరకు అయిందని, ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ.5335లు ఉందని, దళారులకు విక్రయించి నష్టపోతున్నామని అన్నదాతలు వాపోతున్నారు. నిబంధనలతో నిరాశ: ప్రభుత్వ నిబంధనలు రైతులను నిరాశ పరుస్తున్నాయి. శనగ పంట సాగు చేసిన ప్రతి కర్షకుడు ఈకేవైసీ చేయించుకోవాలి. కాగా సాగుదారుల్లో ఎక్కువమంది కౌలుదారులే ఉన్నారు. వీరికి యజమానుల నుంచి కౌలు పత్రాలు రాలేదు. ఫలితంగా పంట నమోదు చేసుకోలేకపోయారు. దీనివల్ల కొనుగోలు కేంద్రాల్లో అమ్మడంలో ఇబ్బందులు తప్పవని పేర్కొంటున్నారు. మరోవైపు పండిన గింజల్లో 18 కంటే తక్కువ తేమ శాతం ఉండాలి. ప్రభుత్వం కొనుగోలు చేసిన తర్వాత 15 నుంచి 20 రోజుల తర్వాతే బ్యాంకులోని రైతు ఖాతాల్లో నగదు జమ అవుతుంది. దళారులు కొనుగోలు చేసిన వెంటనే నగదు చెల్లిస్తున్నారు. శనగ నిల్వకు అవసరమైన గిడ్డంగులు, వసతులు అందరికీ అందుబాటులో లేవు. దీనికితోడు ఆర్థిక ఇబ్బందులతో హాలికులు అయినకాడికి విక్రయించేందుకు సిద్ధపడుతున్నారు. తక్షణం కొనుగోలు ప్రారంభించాలి: ఇప్పటికే పంట చేతికి వచ్చింది. అలస్యమైతే తక్కువ ధరకే వ్యాపారులకు అమ్మాల్సి వస్తుంది. దిగుబడి తగ్గి సాగు ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వ నిబంధనలు సడలించి కొనాలని అన్నదాతలు కోరుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధర సరిపోవడం లేదని, కనీసం క్వింటాకు రూ.7 వేలు వరకు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై న్యూస్‌టుడే మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజరు మల్లికను వివరణ కోరింది. స్పందించిన ఆమె మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని, అంతవరకు రైతులు ప్రైవేటు వ్యక్తులకు విక్రయించి నష్టపోవద్దని కోరారు.

# ఆసుపత్రిలో 'మద్యం' పంచాయితీ



చీరాల :గులకు వైద్యసేవలు అందించే సర్కారు ఆసుపత్రుల్లో కొందరు సిబ్బంది చేసే పనుల వల్ల చెడ్డపేరు రాకతప్పటం లేదు. ఇందుకు ఉదాహరణ చీరాల ఏరియా ఆసుపత్రిలో జరిగిన ఘటన. వైద్యశాల ప్రాంగణంలో రోగులకు భోజనం తయారుచేసే గదిని అక్కడ పనిచేసే కొందరు వైద్యసిబ్బంది బార్‌గా మార్చుకున్నారు. ఈ విషయాన్ని గట్టిగా నిలదీసిన డైట్ కాంట్రాక్టరుకు.. వైద్యసిబ్బంది మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో పరస్పరం దాడులకు దిగారు. ప్రస్తుతం ఈ విషయం వైద్యశాల అధికారి వద్ద పంచాయితీ జరుగుతోంది. ఆసుపత్రిలో కొన్నేళ్లుగా వైద్యసిబ్బంది నివసించే భవనాలు శిథిలావస్థకు చేరాయి. ఇందులో ఒక భవనంలోని ఓ గదిలో రోగులకు భోజనం, అల్పాహారం రోజూ తయారు చేస్తుంటారు. ఈక్రమంలో ఈ గదిలో ఆసుపత్రికి చెందిన కొందరు ఎంఎన్‌వో, థియేటర్ అసిస్టెంట్, మరికొందరు వైద్యసిబ్బంది మద్యం సేవిస్తున్నారు. గతంలోనూ పలుమార్లు ఇక్కడే మద్యం తాగేవారని తెలుసుకున్న డైట్ కాంట్రాక్టర్ అక్కడికి చేరుకున్నారు. మద్యం సేవిస్తున్న వారిని చూసి సహనం కోల్పోయి, కర్రతో దాడిచేశారు. దీంతో వీరి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. అనంతరం వైద్య సిబ్బందిలో ఒకరైన చినగంజాంకు చెందిన ఓ యువకుడు వాళ్ల ఊరు నుంచి కొంతమందిని తీసుకొచ్చి, ఆ గుత్తేదారుడిపై తిరిగి దాడిచేయించారు. దీంతో ఇరువర్గాల వారు ఒకటో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. జరిగిన ఘటనపై ఇద్దరి వద్ద నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఇది ఆసుపత్రి వైద్యసిబ్బందికి సంబంధించిన విషయం కావటంతో వైద్యశాల అధికారి ఇద్దరికీ నచ్చచెప్పే ప్రయత్నం చేస్తున్నారు.వీరిలో కొందరు విధుల్లోనూ మద్యం తాగి ఉంటారని, నిర్లక్ష్యంగా ఉంటూ సిబ్బందితో వాదనకు దిగుతారని తెలుస్తోంది. వీరితోపాటు మరికొంత మంది సిబ్బంది, యువకులూ ఆసుపత్రి ప్రాంగణంలోనే మద్యం సేవిస్తున్నారు. కొన్ని చోట్ల మద్యం సీసాలు దర్శన మిస్తున్నాయి. ఇటువంటి వారు చేసే పనుల వల్ల వైద్యశాలకు చెడ్డపేరు వస్తోందని కొందరు సిబ్బంది బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు.

# అన్నదాతకు అరటి అండ



తాళ్లపూడి:గత వరదల సమయంలో తీవ్రంగా నష్టపోయిన అరటి రైతుకు ఇప్పుడు లాభాల పంట పండుతోంది. వ్యాపారులు పోటీపడి కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు సైతం ఎగుమతి చేస్తున్నారు. రైతులకు ముందుగా చెల్లించి తోటలు కొనుగోలు చేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 13,800 హెక్టార్లల్లో అరటి సాగవుతోంది. పచ్చ, కూర, కర్పూర, చక్కరకేళి తదితర రకాలను సాగు చేస్తున్నారు. పచ్చఅరటి 600 హెక్టార్లలో సాగు చేస్తున్నారు. ఈ రకం తాళ్లపూడి, కొవ్వూరు, కడియం, నల్లజర్ల తదితర తదితర ప్రాంతాల్లో ఉంది. పచ్చఅరటికి టిష్యుకల్చర్ మొక్కలను నాటడంతో గెల సుమారు 20 నుంచి 25కిలోల బరువు ఉంటుంది. ఎకరానికి 20 నుంచి 30 టన్నుల దిగుబడి వస్తోంది. ప్రస్తుతం టన్ను రూ.24వేలుకు కొనుగోలు చేస్తున్నారు. గతంలోనూ ఈ ధర లేదని, ఈ ధర రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి మరో 20 రోజుల వరకు ఉంటుందని వ్యాపారులు భావించి రైట్కతులకు ముందస్తు చెల్లింపులు చేస్తున్నారు. కొవిడ్ తర్వాత ఇతర రాష్ట్రాలకు ఎగుమతి లేక ధర పడిపోయింది. దీంతో పంట చేల్లోనే గెలలు మగ్గిపోయ్యాయి. కిందటేడాది ఓ సమయంలో టన్ను రూ.15వేలు ధర పలికినా మళ్లీ రూ.10వేలకు పడిపోయింది. హెచ్చుతగ్గుల మధ్య టన్ను రూ.15వేలు మించలేదు. ఈ సారి టన్ను రూ.24వేలుకు చేరింది. పచ్చ అరటిని హైదరాబాద్, నిజామాబాద్, బిహార్, మహారాష్ట్ర, ఒడిశా, ముంబయి,రాయపూర్, బెంగళూరు తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు.అంతటా పంట దిగుబడి తగ్గడంతో ఈ ధర ఉందని వ్యాపారులు, రైతులు చెబుతున్నారు. ఏటా ఈదురుగాలులు, భారీవర్షాలకు అరటి పంటకు తీవ్రమైన నష్టం జరుగుతోంది. పక్వానికి వచ్చిన అరటిగెలలను కోసి లారీలో లోడు చేసేవారు. దూరప్రాంతాలకు వెళ్లేసరికి నుజ్జునుజ్జు అయ్యేవి. గిట్టుబాటు ధర వచ్చేవరకు నిల్వ చేయడంతో పాడైపోయేవి. గెలలపై మచ్చలు రావడంతో ధర తగ్గేది. వీటి నుంచి బయటపడేలా నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. మచ్చలు రాకుండా అరటిగెలకు పాలిథిన్ కవర్లు చుడుతున్నారు. డ్రమ్ములో నీళ్లు పోసి షాంపూ కలుపుతున్నారు. అందులో గెలలను శుభ్రం చేస్తున్నారు. ట్రేలలో తరలిస్తుండటంతో తొందరగా దెబ్బ తినట్లేదు. ఎంపిక చేసుకోవాలి. టిష్యుకల్చర్ మొక్కలను నాటితే మంచిది. మొక్కల రాయితీ ఉంది. హెక్టారుకు రూ.30వేలు రాయితీ ఉంది. తెగుళ్లు రాకుండా సూక్ష్మపోషకా లు, పొటాష్‌ను వినియోగించాలి. యాజమాన్య పద్ధతులు పాటించాలి. డిమాండ్ ఉన్న సమయంలో పంట వచ్చేలా రైతులు సాగును చేపట్టాలి.

# దేవుడి పశువుల ఆకలి కేకలు




పెనుమూరు: భక్తులు మొక్కుబడిగా సమర్పించిన పశువులు నేడు ఆకలితో అలమటిస్తున్నాయి.జిల్లాలో ప్రసిద్ధి పొందిన ఆలయాల్లో కలిగిరికొండ శ్రీవెంకటేశ్వర ఆలయం ఒకటి. ఆలయానికి పలువురు భక్తులు తరచూ మొక్కుబడిగా పశువులను సమర్పిస్తుంటారు. అలా ఇచ్చినవే సుమారు వెయ్యి వరకు ఉంటాయని అంచనా.భక్తులు సమర్పించిన పశువులు ఆహారంగా కొండపై ఉన్న గడ్డినే తీసుకుంటాయి. వర్షాకాలం, శీతాకాలంలో పచ్చగడ్డి అందుబాటులో ఉంటుంది. దీంతో అవి అడవి అంతా కలియ తిరుగుతూ గడ్డి తిని జీవిస్తాయి. లో ఎండుగడ్డిని ఆహారంగా తీసుకుంటాయి. తాగునీటి కోసం మాత్రం ఆలయ పరిసరాల్లోని తొట్టిల వద్దకు వస్తుంటాయి. అయితే ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు అడవికి నిప్పుపెట్టడంతో పూర్తిగా కాలిపోయింది. కలిగిరికొండ పూర్తిగా ఎక్కడ చూసినా కాలిన ప్రాంతమే దర్శనమిస్తోంది. దీంతో పశువులకు కనీసం ఎండు గడ్డి దొరకని పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా దేవునికి భక్తులు కానుకగా ఇచ్చినవి ఆకలితో అలమటి స్తున్నాయి. ఈ విషయా న్ని గుర్తించిన ఆలయ నిర్వాహకులు పశువులకు బదులు వాటిని అమ్మి వచ్చిన నగదును స్వామికి సమర్పించాలని భక్తులకు సూచి స్తున్నా ప్రతి ఏడాది దూడలు, పశువులను కానుకలుగా ఇస్తూనే ఉన్నారు. గతంలో లో ఆహారం అందక మృతి చెందిన దూడలు, ఆవులు ఉన్నాయి. దాతలు మందుకు వచ్చి ఆదుకోవాలని ఆలయ నిర్వాహకులు విన్నవిస్తున్నారు.

# ఒకడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కు



పెద్దపంజాణి: ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు పథకం రెండో దశ నిర్మాణ పనులు ఒక అడుగు ముందుకు..రెండడుగులు వెనక్కు అన్నట్లు తయారైంది. దశల వారీగా పాఠశాలల్లో పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన నిర్మాణ పనులకు నిధుల లేమి సమస్యగా మారింది. నిర్మాణ పనులు చేపట్టిన పాఠశాల కమిటీ సభ్యులకు సకాలంలో బిల్లులు అందక పనులు నత్తనడకన సాగుతున్నాయి. పలు చోట్ల నిర్మాణ పనులు పునాది దశలోనే ఆగిపోయాయి. చేతి నుంచి డబ్బు ఖర్చు చేయలేమని కమిటీ సభ్యులు నిర్మాణాలు ఆపేశారు. నిర్మాణ పనులకు వచ్చిన సిమెంటును గృహ నిర్మాణశాఖకు బదలాయింపు చేశారు. ప్రారంభించిన నిర్మాణ కమిటీ సభ్యులు అయోమయంలో పడ్డారు. పలమనేరు నియోజకవర్గ పరిధిలో 281 పాఠశాలల్లో 376 అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు రూ.కోట్లలో బిల్లుల చెల్లింపు జరగాల్సి ఉంది. చిత్రంలోని భవన నిర్మాణాలు పెద్దపంజాణి మండలం శంకర్రాయలపేట జడ్పీఉన్నత పాఠశాలలోవి. ఇక్కడ 280 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులకు సరిపడ గదులు లేకపోవడంతో 4 అదనపు గదులు మంజూరయ్యాయి. నిర్మాణ పనులు ప్రారంభించిన కమిటీ యాజమాన్యానికి ప్రభుత్వం రూ.25 లక్షలు నిధులు మంజూరు చేసింది. నిర్మాణాలు పూర్తి చేయాలంటే మరో రూ.25 లక్షలు కావాలి. ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగాయి. తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. చిత్రంలో చెట్ల కింద చదువులు సాగిస్తున్న విద్యార్థులది బైరెడ్డిపల్లె మండలం మూలతిమ్మేపల్లె జడ్పీఉన్నత పాఠశాల. ఇది విలీన పాఠశాల. ఇక్కడ 3 నుంచి 8వ తరగతి వరకూ 193 మంది విద్యార్థులు చదువుతున్నారు. 8 తరగతులకు 3 గదులే ఉన్నాయి. నాడు-నేడు రెండో దశలో 8 అదనపు తరగతి గదులు మంజూరైనా నిర్మాణ పనులు పూర్తికాక పోవడంతో చెట్ల కింద చదువులు తప్పడం లేదు. ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో చెట్ల కింద చదువులు ఇబ్బందికరంగా మారింది. విధిలేని పరిస్థితిలో ఉపాధ్యాయులు తరుల నీడలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. పాఠశాలల్లో నాడు-నేడు పథకం రెండో దశలో చేపట్టిన నిర్మాణాలకు ప్రభుత్వం నుంచి నిధులు అందాలి. నిధుల కొరతతో పనులు ఆగాయి. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రభుత్వం నుంచి నిధులు రాగానే నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం.


# సంరక్షణలో నిర్లక్ష్యం.. తగలబడుతున్న అరణ్యం



కదిరి, : జాతీయ సంపద అయిన అటవీ సంరక్షణలో అధికారుల్లో చిత్తశుద్ధి లోపిస్తోంది. నిరంతర పర్యవేక్షణ, స్వచ్ఛంద కార్యకర్తలు, ఫైర్‌వాచర్లు, అడవులకు నిప్పు పెట్టకూడదనే చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నా ఫలితంలేదు. ఆయా చర్యల్లో నిర్లక్ష్యం ఫలితంగా అటవీ విస్తీర్ణత తగ్గుతోందనే విమర్శలున్నాయి. ఏటా మానవ తప్పిదాలతో కి మొదలకు ముందే అడవులు కాలిపోతున్నాయి. ఓవైపు అడవుల అభివృద్ధికి మొక్కలు నాటి సంరక్షణకు ఏటా రూ.కోట్లు ఖర్చు పెడుతున్నారు. మరోవైపు ఆకతాయిల, పొలంగట్లు కాల్చటంతో నిప్పుపడి సహజంగా పెరిగే వృక్షాలూ కాలుతున్నాయి. ఏటా మొదలైదంటే చాలు అగ్నికీలలకు పచ్చనివృక్షాలు ఆహుతి అవుతున్నాయి. పచ్చదనం పరుచుకుని దట్టంగా విస్తరించాల్సిన అడవులు, బూడిదగా మారి బోడిగుట్టలుగా దర్శనమిస్తున్నాయి. దీనంతటికీ సంబంధిత అధికారుల అలసత్వం, విధులపై నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపంతో కళ్లముందే అటవీ సంపద బుగ్గిపాలవుతోంది. అడవులకు నిప్పు ఆకతాయిల వల్ల కొంతైతే.. పశువుల కాపరులు, పొలం గట్లపై కలుపుమొక్కల నివారణ కారణవుతోంది. అటవీ అధికారులు జాగ్రత్తలు పాటిస్తున్నామంటున్నా క్షేత్రస్థాయిలో కనిపించటంలేదు. అరుదైన వృక్షజాతులు, ఔషధ మొక్కలు కాలి బూడిదవుతున్నాయి. అడవులకు నిప్పుతో సమీపంలోని రైతుల పండ్లతోటలు కాలుతున్నాయి. అధికారుల్లో నిర్లక్ష్యం ఆవహిచిందనటానికి సంఘటనలు చోటుచేసుకున్న ప్రాంతాల్లో ఎక్కడా చర్యలు కనిపించకపోవటమే నిదర్శనం. ఇప్పటికే బుక్కపట్నం రేంజ్‌లో అడవి 44వేల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో ఉంది. ఇప్పటికే చెంద్రాయనిపల్లి, బుచ్చయ్యగారిపల్లి, కొత్తకోట, జానకంపల్లి, బుక్కపట్నం ప్రాంతాల్లో నిప్పుపడి అడవి కాలి బూడిదైంది. కదిరి రేంజ్‌లో ఉన్న 50 వేల హెక్టార్ల పైచిలుకు అడవీప్రాంతంలో నిగ్గిడి, బట్రేపల్లి, ఈశ్వరమల తదితర ప్రాంతాల్లో అగ్నికీలలకు ఆహుతైంది. ఇలా ఇప్పటికే చాలా ప్రాంతాల్లో సగానికి పైగా అటవీ ప్రాంతంలోని పచ్చదనం కాలిపోవటంతో బోడిగుట్టలుగా మారుతున్నాయి. శ్రీసత్యసాయి జిల్లాలో 33 శాతం ఉండాల్సిన అటవీ విస్తీర్ణం కేవలం 13.95 శాతమే ఉంది. అటవీ విస్తరణకు ఏటా వర్షా కాలంలో మొక్కలు నాటడం, లో అగ్నికి ఆహుతి కావటం పరిపాటిగా మారింది. దీంతో పచ్చదనం హరించిపోతోంది. మొక్కల పెంపకటంతో పాటు నాటిమొక్కలు, సహజ అడవులను కాపాడుకోవటానికి పలు రకాల కార్యక్రమాలను చేపడుతున్నారు. అడవి అగ్నికి గురికాకుండా టీపీటీలు, కందకాలు తవ్వకంతోపాటు కాలిబాటలను 2017-19 వరకు చేపట్టారు. తర్వాత అలాంటి చర్యలు లేవు. అటవీ అధికారులతో పాటు అడవికి నిప్పు పెట్టకుండా పర్యవేక్షణకు ఫైర్‌వాచర్లు, 92 గ్రామాల్లో 2700 మంది వాలంటీర్లు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అయినా అడవులు తగలబడుతూనే ఉన్నాయి. పెరగాల్సిన పచ్చదనం కాలిబూడిదవుతోంది. జిల్లా అంతటా అడవుల్లో ఎక్కడా నిప్పునకు గురవకుండా చర్యలు తీసుకుంటున్నాం. అయినా ఆకతాయిలతో అగ్నికి అడవులు కాలుతున్నాయి.

# పొలాలపై ఏనుగుల దాడులు

వేకువజామున పుల్లావాండ్లపల్లి, కొండకిందపల్లి, నడింపల్లి గ్రామాల వద్ద పంట పొలాలపై ఏనుగుల గుంపు వరి, అరటి, టమోటా, రాగి, జొన్న తదితర పంటలను తొక్కి బీభత్సం సృష్టించాయి. చీకటి పడగానే గ్రామాల సమీపానికి చేరి పెద్దగా ఘీంకరిస్తూ ప్రజలను హడలెత్తిస్తున్నాయి. పదిపుట్లబైలు రిజర్వాయరులో నీరు పుష్కలంగా ఉండటంతో రాత్రి కాగానే అందులో సేదదీరుతున్నాయి. రెండ్రోజులుగా 11 మంది రైతులకు చెందిన సుమారు ఐదు ఎకరాల్లో వివిధ పంటలను నాశనం చేశాయి. అటవీశాఖ అధికారులు బాణసంచా కాల్చి బెదిరిస్తున్నా దిశ మార్చుకుని మరో వైపున పొలాల్లోకి చొరబడుతున్నాయి. పంటకు నష్టం జరిగితే ప్రభుత్వం ద్వారా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని, తెల్లటి దుస్తులు ధరించి రాత్రి పూట పొలాలకు వెళ్లరాదంటూ పదిపుట్లబైలు బీట్ అధికారి షాజహాన్ రైతుల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఏనుగుల గుంపు అడవిలోనే ఉండే అవకాశం ఉందని, పశువులకాపర్లు ఎవరూ అటు వైపు వెళ్లరాదని హెచ్చరిస్తున్నారు. ఎన్నో అవస్థలు పడి ఒకటిన్నర ఎకరాల్లో వరి సాగు చేశాం. నారు దశ నుంచి కలుపుతీసే వరకు కష్టాలు పడ్డాం. రూ.వేలు ఖర్చు పెట్టి ఎరువులు వేశాం. పైరు చక్కగా పెరుగుతుండటంతో దిగుబడిపై ఆశలు పెట్టుకున్నాం. రాత్రికి రాత్రి ఏనుగుల గుంపు పడటంతో పైరంతా నాశనం అయింది. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలి.



Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**